అక్షర విజేత
రిపోర్టర్స్ కావలెను
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
7702866885

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
సబ్ ఎడిటర్లు కావలెను.
ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డిస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.
ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్‌ఫ్రం హోమ్ కల్పించబడును.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి-4 సంచిక-334 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ మంగళవారం 15, జులై 2025 హైదరాబాద్ పేజీ:16 వెల రూ. 6/-



# రేషన్‌కార్డు ఆత్మగౌరవ ప్రతీక

**అక్షర విజేత, హైదరాబాద్:**

"ఇరవై ఎనిమిది వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన కాళేశ్వరం కూలేశ్వరం అయింది.. ప్రజాధనాన్ని వృథా చేసిన వారిని కాళేశ్వరంలో ఉరి తీయాలి.. తులసీవనంలో గంజాయి మొక్కలను పీకేయాలి.. తుంగతుర్తికి మేము గోదావరి జలాలు తీసుకొస్తాం.. రేషన్‌కార్డు పేదల ఆత్మగౌరవానికి సూచిక.." అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని తిరుమలగిరి మండల కేంద్రంలో సోమవారం నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. తుంగతుర్తి నియోజకవర్గానికి గోదావరి జలాలు తీసుకురాని ముఖ్యమంత్రిని అడ్డుకుంటామని సూర్యాపేట ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందిస్తూ.. మూడ్రోజులు సమయం

- తిరుమలగిరిలో నూతన కార్డుల పంపిణీ ప్రారంభం
- కాళేశ్వరం కూలేశ్వరం అయింది
- తులసీవనంలో గంజాయి మొక్కలను పీకేయండి
- తుంగతుర్తికి గోదావరి జలాలు తీసుకొస్తా
- 2034 వరకు కాంగ్రెస్‌దే అధికారం

ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి



## తెలంగాణ హైకోర్టు నూతన సీజేగా అపరేష్ కుమార్ సింగ్

తొమ్మిది రాష్ట్రాల్లో సీజేలకు రాష్ట్రపతి ఆమోదం




**అక్షర విజేత,ఢిల్లీ:**

తెలంగాణ రాష్ట్ర హైకోర్టు నూతన ప్రధాన న్యాయమూర్తి(సీజే)గా అపరేష్ కుమార్ సింగ్ నియమితు లయ్యారు. ప్రస్తుతం త్రిపుర హైకోర్టు సీజేగా సేవలందిస్తోన్న జస్టిస్ అపరేష్ కుమార్ బదిలీపై తెలంగాణకు హైకోర్టుకు రానున్నారు. ఈ మేరకు సోమవారం దేశంలోని ఐదు రాష్ట్రాలకు సీజేల నియామకం, నాలుగు రాష్ట్రాలకు సీజేల బదిలీలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోద ముద్ర వేశారు. తాజాగా మొత్తం 9 రాష్ట్రాలకు సీజేల నియామకం/ బదిలీలకు సంబంధించి సుప్రీంకోర్టు కొలీజియ ం సిఫారసులను రాజ్యాంగం కల్పించిన అధికారాలతో రాష్ట్రపతి ఆమోదం తెలిపినట్టు కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రాం మేఘావాల్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు.

## మూడు రాష్ట్రాలకు నూతన గవర్నర్లు

- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం
- గోవా గవర్నర్‌గా అశోక్ గజపతిరాజు
- హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయకు ఉద్వాసన







# కాంగ్రెస్ పాలనలో కాలువల్లో నీళ్లకు బదులు రైతుల కన్నీళ్లు

- కాళేశ్వరం నీళ్లను ఎత్తిపోయకపోవడంతోనే దుస్థితి
- కాలం కాటు కాదిది.. కాంగ్రెస్ ప్రభుత్వం వేస్తున్న వేటు
- ఏడాదిలోనే రైతన్నలు ముంచేసిన ప్రజా ప్రభుత్వం
- ట్విట్టర్ వేదికగా రేవంత్ సర్కార్ పై కెటిఆర్ ఫైర్

**అక్షర విజేత, హైదరాబాద్:**

కాళేశ్వరం నీళ్లను ఎత్తిపోయకుండా చేసిన సర్కార్ నిర్లక్ష్యం వల్ల కాలువల్లో నీళ్లకు బదులు రైతుల కన్నీళ్లు పారుతున్నాయని మండిపడ్డారు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ . ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో వ్యవసాయాన్ని దండగ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పాలనలో వచ్చిన నీళ్లు.. కాంగ్రెస్ పాలనలో ఎందుకు రావడం లేదని రైతులే ప్రశ్నిస్తున్నారన్నారు. రైతులకు కోసం బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుందని కేటీఆర్ ట్వీట్ చేశారు. 'కాలం కాటేయడం లేదు.. కాంగ్రెస్ ప్రభుత్వం కాటేస్తున్నది. కరువు కాటేయడం లేదు.. కాలువల్లో నీళ్ల వారించకుండా కాంగ్రెస్ కాటేస్తున్నది.



# కాంగ్రెస్ పాలనలో కాలువల్లో నీళ్లకు బదులు రైతుల కన్నీళ్లు

కాళేశ్వరం నీళ్లను ఎత్తిపోయకుండా కక్షగట్టిన సర్కార్ నిర్లక్ష్యం మూలంగా కాలువల్లో నీళ్లకు బదులు రైతుల కన్నీళ్లు పారుతున్నాయి. అద్దాలమేడలో ఊరేగుతున్న అబద్దాల కాంగ్రెస్ మూలంగా అంధకారంలో తెలంగాణ రైతన్న ఆందోళన చెందుతున్నాడు. దశాబ్దాల పాలనలో దండగ చేసిన వ్యవసాయాన్ని దశాబ్ద బీఆర్ఎస్ పాలనలో పండగ చేస్తే .. ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో తిరిగి దండగ చేశారు. కానీ పండగల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఊరేగుతున్నది. బీఆర్ఎస్ పాలనలో వచ్చిన కాళేశ్వరం నీళ్లు.. కాంగ్రెస్ పాలనలో ఎందుకు రావడం లేదని రైతన్నలు ప్రశ్నిస్తున్నారు.దాదాపు ఆరువందల మీటర్ల ఎత్తున ఎగిసిన కాళేశ్వరం నీళ్లు సుమారు 450 కిలోమీటర్ల దూరం ప్రయాణించి సూర్యాపేట జిల్లాలోని పెన్‌పహాడ్ మండలంలో రావిచెరువు వరకు చేరి రైతుల పొలాలను తడిపిన నీళ్లు నేడెందుకు పారడం లేదని రైతన్నలు ప్రశ్నిస్తున్నారు. శ్రీరాంసాగర్ కింద 2001లో పూర్తయిన కాకతీయ వరద కాలువ 22 ఏళ్ల తర్వాత కాళేశ్వరం ఎత్తిపోతల మూలంగా 153 కిలోమీటర్లు ప్రయాణించి చివరి ఆయకట్టుకు చేరాయి. కానీ నేడు మేడిగడ్డ మరమ్మతులు చేయకుండా, కన్నెపల్లి పంప్ హౌస్ నుంచి నీళ్లు ఎత్తిపోసి సాగునీరు ఇచ్చే అవకాశం ఉన్నా, కాంగ్రెస్ సర్కార్ ఉద్దేశపూర్వక నిర్లక్ష్యంతో అటువైపు కన్నెత్తి చూడడం లేదు. వ్యవసాయంపై కక్షగట్టిన కాంగ్రెస్ సర్కార్ రైతన్నలకు శిక్ష వేస్తున్నది. కాంగ్రెస్ కుట్రలను చేధిస్తాం. తెలంగాణ రైతన్నలను కాపాడుకునేందుకు నిరంతరం పోరాడతాం' అంటూ కేటీఆర్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# తెలంగాణ హైకోర్టు నూతన సీజేగా అపరేష్ కుమార్ సింగ్

**తొమ్మిది రాష్ట్రాల్లో సీజేలకు రాష్ట్రపతి ఆమోదం**

సీజేల నియామకాలకు సంబంధించిన ఉత్తర్వులను జారీ చేసినట్టు తెలిపారు. అందులో భాగంగా జస్టిస్ మణింద్ర మోహన్ శ్రీవాస్తవను రాజస్థాన్ నుంచి మద్రాస్ హైకోర్టుకు, జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్‌ను త్రిపుర నుంచి తెలంగాణ హైకోర్టుకు, జస్టిస్ ఎంఎస్ రామచంద్రరావును జార?ండ్ నుంచి త్రిపురకు, జస్టిస్ కెఆర్ శ్రీరాంను మద్రాస్ నుంచి రాజస్థాన్‌కు బదిలీ అయ్యారు. అలాగే మధ్యప్రదేశ్ యాక్టింగ్ సీజే జస్టిస్ సంజీవ్ సచ్ దేవ్ ఆ రాష్ట్రానికి సీజేగా, ఢిల్లీ హైకోర్టు జడ్జీ జస్టిస్ విభు బక్రూ.. కర్ణాటక సీజేగా, పాట్నా హైకోర్టు యాక్టింగ్ సీజే జస్టిస్ అశుతోష్ కుమార్..గౌహతి సీజేగా, పాట్నా జడ్జీ జస్టిస్ విపుల్ మనుభారు పంటోలిని..పాట్నా సీజేగా, హిమాచల్ ప్రదేశ్ జడ్జీ జస్టిస్ టీఎస్ చౌహాన్..జార?ండ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమితులయ్యారు.

# మూడు రాష్ట్రాలకు నూతన గవర్నర్లు

**అక్షర విజేత,ఢిల్లీ:**

మూడు రాష్ట్రాలకు గవర్నర్లను నియమిస్తూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. గోవా గవర్నర్‌గా టీడీపీ నేత ,మాజీమంత్రి పూసపాటి అశోక్‌గజపతిరాజు నియమితులయ్యారు. హర్యానా గవర్నర్‌గా ఆషింకుమార్ ఘోష్, లద్దాక్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా కవిందర్ గుప్తాలను రాష్ట్రపతి నియమించారు. విజయనగరానికి చెందిన అశోక్ గజపతి రాజు టీడీపీలో ఉన్నారు. గతంలో ఆయన కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రిగా పనిచేశారు. తాజాగా ఆయనను గోవా గవర్నర్‌గా నియమిస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇక హర్యానా గవర్నర్‌గా ఉన్న బండారు దత్తాత్రేయకు ఉద్వాసన పలికారు. కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా పని చేసిన ఆయనను తొలుత హిమాచల్ ప్రదేశ్ గవర్నర్‌గా నియమించారు. ఆ తరువాత హర్యానా గవర్నర్‌గా నియమించారు. తాజాగా ఆయన స్థానంలో కొత్త గవర్నర్‌గా ఆషింకుమార్ ఘోష్‌ను నియమించారు. పశ్చిమ బెంగాల్‌కు చెందిన ఈయన ప్రొఫెసర్‌గా ఉన్నారు. అదే విధంగా లద్దాక్ లెఫ్టినెంట్ గవర్నర్ పదవికి బిడి మిశ్రా (రిటైర్డ్) చేసిన రాజీనామాను రాష్ట్రపతి ముర్ము ఆమోదించారనీ, ఆయన స్థానంలో కవిందర్ గుప్తాను నియమించారని రాష్ట్రపతి భవన్ విడుదల చేసిన ప్రకటన తెలిపింది. రాష్ట్ర హౌదా, ఇతర రాజ్యాంగ రక్షణలను డిమాండ్ చేస్తూ లద్దాక్ అపెక్స్ బాడీ ప్రకటించిన తాజా ఆందోళనల నేపథ్యంలో గుప్తా నియామకం జరిగింది. కాగా.. రాష్ట్రానికి ప్రథమ పౌరుడిగా భావించే గవర్నర్ పదవిని చేపట్టిన వారిలో తెలుగువారు చాలా మందే ఉన్నారు. ఉత్తర్‌ప్రదేశ్, మహారాష్ట్ర వంటి పెద్ద రాష్ట్రాల రాజ్‌భవన్‌లో తెలుగువారు గవర్నర్లుగా ఆశీనులయ్యారు. అందులో తెలుగురాష్ట్రాల్లో ముఖ్యమంత్రులు గా చేసిన ప్రముఖులూ ఉన్నారు. తెలుగు రాష్ట్రాల నుంచి ఇప్పటి వరకూ మొత్తం 20 మంది వివిధ రాష్ట్రాలకు గవర్నర్లుగా పనిచేశారు. అలాగే ఓడిశా, తమిళనాడులోని తెలుగు కుటుంబాల్లో జన్మించిన ఇద్దరితో పాటు తెలుగింటి కోడలుగా వచ్చిన ఒకరు కూడా గవర్నర్లుగా పని చేశారు. అంతేకాకుండా వీరిలో పలువురు ఏకకాలంలో వివిధ రాష్ట్రాల్లో గవర్నర్లుగా ఉన్నారు.

# పాపం పసిపాప.. తల్లిదండ్రుల గొడవకు బలైంది..

**మండల కేంద్రంలో ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన.**

**అక్షర విజేత ,శివంపేట.**

కర్మ భూమిలో పూసిన ఓపువ్వా.. విరిసి విరియని ఓ చిరు నవ్వా..కన్నుల ఆశలు నీరై కారగా, తల్లిదండ్రుల గొడవకు బలియై పోయావా అంటూ పాడుకునేలా జరిగిన సంఘటన మండల కేంద్రమైన శివ్వంపేటలో ఆలస్యంగా వెలుగు చూసింది. గ్రామస్థులు, కాలనీ వాసులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రమైన శివ్వంపేట దళితవాడకు చెందిన ఇద్దరు భార్యభర్తలు గత పది రోజుల క్రితం ఇంట్లో గొడవ పడ్డారు. తన పాప (11నెలలు) ను ఒళ్ళో పడుకోబెట్టుకొని పాలు పడుతుండగా మద్యం మత్తులో ఉన్న భర్త కోపంతో భార్యపై దాడి చేయబోగా తల్లి తప్పించుకోగా చంటిపాపకు బలంగా దెబ్బలు తగలడం జరిగినదని తెలిపారు.పసిపాప కావడంతో, దెబ్బ బలంగా తగలడంతో ఆపస్మారక స్థితిలోకి వెళ్లిన పసిపాపను చికిత్స నిమిత్తం హైదరాబాద్ లోని నీలోఫర్ ఆసుపత్రికి తరలించారు. పది రోజుల పాటు మృత్యువుతో పోరాడిన పదకొండు నెలల పసిపాప సోమవారం కన్ను మూసింది. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటనతో దళితవాడ ఒక్కసారి ఉలిక్కి పడింది.



# రేషన్‌కార్డు ఆత్మగౌరవ ప్రతీక




ఇస్తే గోదావరి జలాలు తెస్తానని గొప్పలు పలికిన ఆయన పదేండ్లు అధికారంలో ఉండి గడ్డి పీకారా? అని ప్రశ్నించారు. వాళ్లు దేవాదుల నుంచి కూడా నీళ్లు తేలేదన్నారు. 'మూడు అడుగుల జగదీశ్‌రెడ్డి.. గోదావరి జలాలు తేవడం అంటే గ్లాస్‌లో సోడా కలపడమా.. నా కార్యక్రమాన్ని అడ్డుకుంటామని ప్రగల్భాలు పలుకుతున్నావు.. తుంగతుర్తి గడ్డ మీద సవాల్ విసురుతున్న.. మా దామన్న ఒక్కడు చాలు నీ కథ ఏందో చూడటానికి' అని అన్నారు. తులసీవనంలో గంజాయి మొక్కలా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 నియోజకవర్గాలకుగాను ఇక్కడ ఒక్క చోట గెలిచావు.. వచ్చే ఎన్నికల్లో గంజాయి మొక్కను పీకే బాధ్యత మా అక్కలదే అని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మండల, గ్రామస్థాయిలో అన్ని చోట్లా గెలిపించే బాధ్యత పార్టీదేనని, ఒక్క గంజాయి మొక్క కూడా గెలవడానికి వీల్లేదని ఆ బాధ్యత మీరే తీసుకోవాలని కార్యకర్తలకు సూచించారు. రూ.50 వేలతో తుంగతుర్తికి వస్తే 60 వేల మెజార్టీతో సామెల్‌ను గెలిపించారని, ఏ ఎన్నికల్లో అయినా నేతలను గెలిపించే బాధ్యత పార్టీ తీసుకుంటుం దని చెప్పారు. 2024 నుంచి 2034 వరకు కాంగ్రెస్ అధికారంలో ఉంటుందని అన్నారు. "బీఆర్ఎస్ నేతలంతా కట్టకట్టుకుని రండి.. మీరంతా ఒకవైపు.. మా కాంగ్రెస్ కార్యకర్తలు ఒకవైపు" అని సవాల్ విసిరారు.

**త్వరలోనే గ్రామ పంచాయతీ ఎన్నికలు**

త్వరలోనే గ్రామపంచాయతీ ఎన్నికలు రానున్నాయని, తమ ప్రభుత్వం దేశంలోనే ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన ఏకైక రాష్ట్రమని సీఎం చెప్పారు. రాష్ట్రంలో జనగణన, కులగణన చేసి దేశానికి ఆదర్శంగా నిలిచామని, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు చేస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 5.6 లక్షల నూతన రేషన్ కార్డుల పంపిణీతో పాటు, 26 లక్షల మంది పేర్లను కార్డుల్లో చేర్చడం ద్వారా మొత్తం 3 కోట్లా 10 లక్షల మందికి సన్నబియ్యం అందించనున్నామని వివరించారు. తెలంగాణ వ్యాప్తంగా గడిచిన పదేండ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, సన్నబియ్యంతో అన్నం పెట్టాలన్న ఆలోచన చేయలేదని చెప్పారు. రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేశామనీ, తొమ్మిది రోజుల్లో రూ.9వేల కోట్ల రైతు భరోసాను రైతుల ఖాతాలో జమ చేశామని, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరతోపాటు రూ.500 బోనస్ ఇస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్మించిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు 70 సంవత్సరాలు గడిచినా చెక్కుచెదరలేదని, మూడేండ్లలో కట్టిన కాళేశ్వరం మాత్రం అప్పుడే కూలిపోయిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ప్రాజెక్టులే ఇప్పుడు రైతులను ఆదుకుంటున్నాయన్నారు.

**ఆడబిడ్డలకు ఆసరాగా..**

మహిళా సాధికారతలో భాగంగా స్వయం సహాయక మహిళా సంఘాల్లోని ప్రతి ఆడబిడ్డకూ రెండు చీరలు ఇస్తున్నామని, రూ.21 వేల కోట్లు జీరో వడ్డీతో బ్యాంకు రుణాలు ఇప్పించామని సీఎం అన్నారు. 600 బస్సులు కొనుగోలు చేసి మహిళల ద్వారా ఆర్టీసీకి కిరాయికి ఇప్పించి వారిని యజమానులను చేశామని తెలిపారు. మహిళల ద్వారానే సోలార్ విద్యుత్తు యూనిట్లు ఏర్పాటు చేసే విధంగా 1000 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్లు ఇస్తున్నామన్నారు. రెండున్నర సంవత్సరాల తమ పాలన పూర్తయ్యేలోపు లక్ష మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ముఖ్యమంత్రి వెల్లడించారు.




**గోదావరి జలాలతో సస్యశ్యామలం**

తుంగతుర్తి నియోజకవర్గానికి దేవాదుల ద్వారా గోదావరి జిల్లాలు తీసుకొచ్చి సస్యశ్యామలం చేస్తామని, ధర్మారెడ్డి, పిల్లాయిపల్లి, బునాదిగాని కాలువలను పూర్తి చేస్తామని సీఎం తెలిపారు. మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, శాసనమండలి సభ్యులు మహేష్ కుమార్‌గౌడ్, ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహాన్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌రావు, శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసనసభ డిప్యూటీ స్పీకర్ రామచంద్రు నాయక్, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యేలు సామేల్, బీర్ల ఐలయ్య, వేముల వీరేశం, కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, మురళీనాయక్, యశస్వినిరెడ్డి, శంకర్ నాయక్, లక్ష్మారెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లా కలెక్టర్లు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు మంచినీటి సదుపాయం ఏర్పాటు చేసిన అధికారులు

**-మంచి నీటి బోరును ప్రారంభించిన సిపిఐ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి**



**అక్షర విజేత:రఘునాథపల్లి:**

మండలంలోని కంచనపల్లి గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు త్రాగునీటి బోర్ ను సోమవారం సిపిఐ పార్టీ జనగామ జిల్లా కార్యదర్శి,మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....గత ప్రభుత్వం కంచనపల్లి గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు మంచినీరు, కరెంటు సరఫరా లేక డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఉంటున్న పేద ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని గత నెల రోజుల క్రితం స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరికి వివరించగా అయన వెంటనే స్పందించి జిల్లా కలెక్టర్తో మాట్లాడి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు మంచినీటి సదుపాయా న్ని ఏర్పాటు చేసినట్టు అయన తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఉంటున్న పేద ప్రజల మంచినీటి కష్టాలు తీర్చిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి,జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా,ఎంపీ డీవో శ్రీనివాసులుకు సిపిఐ పార్టీ తరపున అయన ప్రత్యేక కృతజ్ఞ తలు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న,జిల్లా కార్యదర్శి కార్యవర్గ సభ్యులు కావటి యాదగిరి,మండల సహయ కార్యదర్శి కందుకూరి మల్లేశం,పసుల దానియేలు, గొంగళ్ల వెంకటయ్య,గొంగళ్ళ మహేందర్,నాల్కపల్లి దయాకర్, సుధాకర్, సుకన్య,కోమలత,శిరీష, ఐలమ్మ, ప్రవీణ్, యోసేబు,ఏలియా పాల్గొన్నారు.

# ఘనంగా నాతరి స్వామి జన్మదిన వేడుకలు

**అక్షర విజేత బెల్లంపల్లి**



టిపిసిసి ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి జన్మదినం సందర్భంగా, బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి ఆయన నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నాతరి స్వామి దీర్ఘాయుష్, మంచి ఆరోగ్యంతో సంపన్నమైన జీవితం గడపాలని ఆకాంక్షించారు.

# సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి బోనాల్లో భవిష్యవాణి ప్రకటన స్వర్ణలత చెప్పిన హెచ్చరికలు



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:**

సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి దేవాలయంలో సోమవారం జరిగిన రంగం కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది. మాతంగి స్వరూపిణిగా వేషధారణలో ప్రవేశించిన స్వర్ణలత భవిష్యవాణి ప్రకటన చేశారు. ఆమె పేర్కొంటూ "ఈ ఏడాది అగ్ని ప్రమాదాలు ఎక్కువగా జరుగుతాయి, అందుకే ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. కాస్త ఆలస్యమైనా మంచి వర్షాలు కురుస్తాయి. భయపడాల్సిన అవసరం లేదు" అని భరోసా ఇచ్చారు. "మీరు చేసిన పూజలు తృప్తికరంగా జరిగాయి. గత సంవత్సరం ఇచ్చిన మాటను మరచిపోవద్దు. ఐదు వారాలు నన్ను ముత్తైదులు భక్తిశ్రద్ధలతో సాక పోయాలి. నైవేద్యాలు సమర్పించాలి. నాకు ఇచ్చిన బలంతోనే మీరు ఉన్నారు. మీరు చేసే ప్రతి శ్రద్ధను నేను చూస్తాను. ఏది బయట పెట్టాలో, ఏది పెట్టకూడదో నాకు తెలుసు" అంటూ స్వర్ణలత మాతా గంభీరంగా ప్రకటించారు. ఈ కార్యక్రమం సమయంలో భక్తులకు దర్శనాలు తాత్కాలికంగా నిలిపివేయడం జరిగింది. రంగం అనంతరం మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆయన మాట్లాడుతూ, లక్షలాది భక్తులు ఈ బోనాల పండుగలో పాల్గొన్నారని, ఉత్సవాలు ఎలాంటి ఆటంకం లేకుండా విజయవంతంగా జరిగాయన్నారు. ముఖ్యమంత్రి, మంత్రిమండలి సభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధులు కూడా అమ్మవారిని దర్శించుకున్నట్టు చెప్పారు.

# విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు


**- విద్యుత్ అంతరాయానికి ప్రజలందరూ సహకరించగలరు..**
**- విజయపురి కాలనీ ఫీడర్ ఉదయం 10:00 నుండి1:00 వరకు..**
**-సత్యనారాయణ కాలనీ ఫీడర్ మధ్యాహ్నం2:00 నుండి5:00 వరకు..**

**అక్షర విజేత, కీసర నాగారం:**

మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని కొన్ని ఫీడర్ల కు సంబంధించిన కాలనీలలోని విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుంది కావున అందరూ కాలనీ ల ప్రజలు సహకరించగలరు 15.07.2025 మంగళవారం ఈ క్రింది 11 కెవి ఫీడర్‌లపై చెట్ల కొమ్మలు పెరిగిపోవడం కారణంగా కత్తిరింపు పని %డ% 11 కెవి ఎబి స్విచ్‌లు పిఎమ్‌ఐ వర్క్బ కిందసరిదిద్దడంజరుగుతుంది.సరఫరా ప్రభావిత ప్రాంతాలు:- విజయ పూరి కాలనీ, బాబుజీ నగర్, ఎస్ వి నగర్ మరియు ఎంఎన్ (మామిల్లా నారాయణ) కాలనీ.సరఫరా ప్రభావిత ప్రాంతాలు:- సాయి శ్రీజా ఎన్క్లేవ్, మాడిరెడి మల్లా రెడ్డి కాలనీ, తూర్పు గాంధీ నగర్, పశ్చిమ గాంధీ నగర్, రవీంద్ర నగర్, గోపి కృష్ణ కాలనీ, సాయి సంజీవా నగర్, సాయి దుర్గా నగర్, అరవింద్ నగర్, మణి ఎన్క్లేవ్, స్లాన్ కోలూనీ, త్రైవరి ఎన్కెరరే కో విభాగానికి పనిచేస్తుంది.ఎ రాజేంద్ర ప్రసాద్అసిస్టెంట్ ఇంజనీర్, టిజిఎస్పిడిసిఎల్ నాగరం విభాగం వారు పైన పేర్కొన్న కాలనీలో నీ ప్రజలు అందరూసహకరించగలరు అని పేర్కోవడం జరిగింది .

# నూతన ఆవిష్కరణలకు అటల్ టింకరింగ్ ల్యాబ్‌లు!

## జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి!!







అక్షర విజేత ,శివంపేట.

శివంపేట మండల కేంద్రంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఏర్పాటుచేసిన అటల్ టింకరింగ్ ల్యాబ్ ల ఉపాధ్యాయులకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు పాఠశాల స్థాయిలోనే శాస్త్ర సాంకేతిక రంగాలవైపు మళ్లించడానికి అటల్ టింకరింగ్ ల్యాబ్ లు దోహదపడతాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవలే జిల్లాలో 25 పాఠశాలలో అటల్ టింకరింగ్ ల్యాబ్ లను ఏర్పాటు చేయనైనదని ప్రతి పాఠశాలకు 10 లక్షల రూపాయల విలువైన రోబోటిక్స్ తో పాటు అధునాతన ప్రయోగ పరికరాలను అందజేశారనీ అటల్ టింకరింగ్ ల్యాబ్ ల ద్వారా సైన్స్,టెక్నాలజీ, గణితం మరియు ఇంజనీరింగ్ సంబంధించిన అనేక అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించవచ్చునని అన్నారు కార్యక్రమానికి హాజరైన మండల విద్యాధికారి బుచ్చ నాయక్ మాట్లాడుతూ జిల్లాలో రెండు సెంటర్లను ఏర్పాటు చేయగా ఈ కేంద్రంలో 12 పాఠశాలల సంబంధించిన 36 మంది ఉపాధ్యాయులకు రెండు రోజులపాటు శిక్షణను ఇవ్వనున్నట్లు తెలియజేశారు ట్రైనింగ్ లో నేర్చుకున్న అంశాలను పాఠశాలలో విద్యార్థులచే చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కోర్స్ కోఆర్డినేటర్ బాలచంద్రం రిసోర్స్ పర్సన్ లు పాల్గొన్నారు.

# తెలంగాణలో రేషన్ కార్డులు జారీ పండుగ

**ప్రతి ఒక్క నిరుపేదకు రేషన్ కార్డు ఇవ్వడం కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క. లక్ష్యం**



అక్షర విజేత, పరకాల/ హనుమకొండ

పరకాల పట్టణ కేంద్రంలో ఉమ్మడి పరకాల మండలం ఎస్సి విభాగం అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి మాట్లాడుతూ... సోమవారం రేషన్ కార్డులు పంపిణీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కుటుంబంలోని కొత్తగా పెళ్లైన కుటుంబాల సభ్యుల ఆధారంగా కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయడం, హర్షించదగినవని, అలాగే గత ప్రభుత్వం ఎలాంటి రేషన్ కార్డులు పథకాలు అందించలేదని అసమర్ధ పాలన కొనసాగించడం వల్లే ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రేషన్ కార్డులు మంజూరు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన దిశగా కొనసాగిస్తుందని, అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్న క్రమంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తూ పరకాల నియోజకవర్గంలో అభివృద్ధి పరంగా నియోజవర్గ అన్ని మండల పరిధిలోని గ్రామాలకు, డివిజన్లకు, పరకాల పట్టణానికి ప్రభుత్వ పరంగా అనేక సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు అందిస్తుందని, తద్వారా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నీరు నిరుపేదల ప్రజా ప్రభుత్వమని కొనియడారు.

# ఎంపీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.

హైదరాబాదులోని జూబ్లీహిల్స్ లో నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి నివాసం వద్ద ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే మెగా రెడ్డి పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి ఉన్నత విద్యావంతుడు, పిలిస్తే పలికే నాయకుడు, క్రమశిక్షణ కమిటీ చైర్మన్, నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు గా వ్యవహరిస్తూ నిరుపేదల అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేసే డాక్టర్ మల్లురవి మరెన్నో పుట్టినరోజు వేడుకలు నిర్వహించుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ మాజీ కౌన్సిలర్ బ్రహ్మం చారి, పెబ్బేరు మండల నాయకులు రంజిత్ కుమార్, యాపర్ల రామిరెడ్డి, పెద్దమందడి మహేష్ కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారులిబి

# సిండికేట్ బ్యాంక్ కాలనీలో మాన్ హెూల్ కవర్ సమస్యకు పరిష్కారం: బీజేపీ నేత ఏనుగుల తిరుపతి చొరవ



అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:

ఓల్డ్ బోయినిపల్లి డివిజన్‌లోని సిండికేట్ బ్యాంక్ కాలనీ సాయి పద్మజ అవెన్యూలో శనివారం రోజు కాలనీవాసుల పిర్యాదుతో మాన్ హెూల్ కవర్ సమస్యకు పరిష్కారం లభించింది. అపార్ట్మెంట్ గేట్ ముందు ఉన్న మాన్ హెూల్ అనూహ్యంగా తెరచి ఉండటంతో ఆ ప్రాంత వాసులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. ఈ విషయాన్ని బీజేపీ నాయకుడు ఏనుగుల తిరుపతి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే ఏఈ ఆశ, వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్ స్పందించారు. వారి పర్యవేక్షణలో మాన్ హెూల్ కవర్ వేయించడం జరిగింది. సమస్యను త్వరితగతిన పరిష్కరించడంపై కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ, అధికారులకు మరియు బీజేపీ నేత ఏనుగుల తిరుపతికి ధన్యవాదాలు తెలిపారు.

# గుమస్తా సంఘం ప్రధాన కార్యదర్శిని సన్మానించిన మేరు కులస్తులు



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి

నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ అనుబంధమైన గుమస్తా సంఘం ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన గట్ల శ్రీనివాస్ ను మేరు సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. సోమవారం నిజామాబాద్ గుమస్తా సంఘం కార్యదర్శిగా ప్రమాణ స్వీకారం సందర్బంగా ఆయనను మేరు సంఘం ఘనంగా సన్మానించారు. ఇటీవల జరిగిన గుమస్తా సంఘం ఎన్నికల్లో గట్ల శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికైన గట్ల శ్రీనివాస్ ను మేరు కుల సంఘ ప్రతినిధులు శ్రద్ధా నంద్ గంజ్ లో గుమస్తా సంఘం భవనం లో మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగా రెడ్డి ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. సన్మానించిన వారిలో సంఘం జిల్లా అధ్యక్షులు సోమ హన్మానంత్ రావు, ప్రధాన కార్యదర్శి కొట్టూరు దేవదాస్, నగర అధ్యక్షులు మంతెన దశరథ్, జిల్లా కార్యదర్శి గట్ల నరేందర్ తదితరులు ఉన్నారు.

# శ్రీవాణి హై స్కూల్‌లో ఉచితంగా ఐఐటి క్లాసులు

**6వ.తరగతి నుండి 9వ.తరగతి విద్యార్థులకు ఉచితంగా ఐఐటి.**




అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.

వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో శ్రీవాణి హై స్కూల్ పాఠశాలను స్థాపించి 35 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శ్రీవాణి హై స్కూల్ విద్యార్థుల కొరకు ఉచితంగా ఐఐటి క్లాసులు ప్రారంభిస్తున్నామని శ్రీవాణి ప్రిన్సిపల్ తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యారంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులకు ఆంగ్ల విద్య బోధనలో .అలాగే పదవ తరగతిలో జిల్లా స్థాయి ఉత్తమ మార్కులను సాధించి తిరుగులేని ఫలితాలను సాధించామని విద్యారంగంలో వస్తున్న నూతన మార్పులను అనుకూలంగా విద్యార్థులు పాఠశాల స్థాయి నుండే ఐఐటీ నీట్ వంటి పోటీ పరీక్షలకు సిద్ధం కావాలనే ఉద్దేశంతో మా పాఠశాలలో 6వ.తరగతి నుండి 9వ.తరగతి విద్యార్థులకు ఐఐటి (ఐఐటీ) క్లాసులను ఉచితంగానే (ఎలాంటి ఫీజు లేకుండానే) అందిస్తున్నామని సోమవారం ఐఐటి క్లాసులు ప్రారంభించిన పాఠశాల ప్రిన్సిపాల్ లతా,గంగాధర్ వి.పి.అభిలాష, ఐఐటి ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు సతీష్ కుమార్,రాజశేఖర్, నౌపన్, వెంకటేష్, రుచి, రాదామని ఐఐటి (ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ) లకు ఇతర ఇంజనీరింగ్ కళాశాలలకు ప్రవేశం పొందడానికి,జె ఈ ఈ ( జాయింట్ ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్ ) అనే ప్రవేశ పరీక్ష ద్వారా నిర్వహించబడుతుంది.ఈ పరీక్ష ఫలితాలలో కూడా మా పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించాలని.జాతీయ,అంతర్జాతీయ పోటీ పరీక్షల్లో శ్రీవాణి హై స్కూల్ ఐఐటీలో మంచి ఫలితాలు సాధించాలని సద్వినియోగపరుచుకోవాలని ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ కోరారు.

# కోరుట్ల ఎస్ ఐ చిరంజీవిని ఘనంగా సన్మానించిన డాక్టర్ పేట భాస్కర్



అక్షర విజేత కోరుట్ల ప్రతినిధి

కోరుట్ల నూతన ఎస్ ఐ చిరంజీవి ని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ అనంతరం ఘనంగా సన్మానించారు. సోమవారం కోరుట్ల పోలీస్ స్టేషన్ లో ప్రజాసంఘాల జేఏసీ నాయకులతో ఎస్ఐ ని కలిసి ఘనంగా సన్మానించిన పేట భాస్కర్ మాట్లాడుతూ పట్టణంలో, మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా యువతను ప్రజలను సమన్వయం చేయాలని ఈమధ్య కోరుట్లలో క్రైం పెరగడం వల్ల ప్రజల్లో భయాందోళనలు పెరుగుతున్నాయని వాటిని అదిగమించాలని ఆశిస్తున్నట్లు పేట భాస్కర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లా ఉపాధ్యక్షుడు బండారి శంకర్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎలిశెట్టి గంగారెడ్డి,జిల్లా సలహాదారు వెంకటేశ్వరరావు, నియోజకవర్గ అధ్యక్షులు సుతారి రాజేందర్, డివిజన్ నాయకులు పాతర్ల నర్సయ్య, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# బోనకల్ విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలంబాట

**నూతన విద్యుత్ ట్రాన్స్ఫారం ప్రారంభించిన డివిజనల్ ఇంజనీర్ బండి శ్రీనివాసరావు**




అక్షరవిజేత, బోనకల్

మండల పరిధిలోని రాపల్లి గ్రామంలో విద్యుత్ శాఖ వారు రైతుల యొక్క సహకారంతో పొలం బాట నిర్వహించారు పొలం బాట యొక్క ముఖ్య ఉద్దేశాన్ని రైతులకు వైరా డివిజనల్ ఇంజనీర్ బండి శ్రీనివాసరావు, వైరా అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కిరణ్ కుమార్ వివరించారు. డివిజనల్ ఇంజనీర్ బండి శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతుల పొలాల్లో విద్యుత్ వైర్లు వేలాడుతున్న, విద్యుత్ స్తంభాలు వంగిన ,విద్యుత్ ట్రాన్స్ఫారాలు కాలిపోయిన ఈ ప్రక్రియ నిరంతరం ఉంటదని రైతులు విద్యుత్ శాఖ వారి యొక్క సహకరిస్తూ మీ యొక్క సమస్యలను పరిష్కరించుకోవాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ బోనకల్ ఏఈ మనోహర్ రావినూతల లైన్స్పెక్టర్ నరసింహారెడ్డి ,మోటమర్రి లైన్స్పెక్టర్ పి రవికుమార్, అసిస్టెంట్ లైన్మెన్ అర్జున్ ,అన్మాండ్స్ సురేష్, రమేష్, ఇఆర్టి గణేష్ ,రైతులు చావ రవి,తాళ్లూరు పుల్లయ్య,పారుపల్లి నాగేశ్వరావు, కట్ట సంజీవరావు, గుడిద కృష్ణ పాల్గొన్నారు.

# యువకుడి పై కేసు నమో

అక్షర విజేత మల్యాల కొండగట్టు



మల్యాల అంగడి బజార్ స్టేజి వద్ద సోమవారంలంబాడిపేల్లి గ్రామానికి చెందిన ఎనుగందుల దిలీప్‌బస్సు కు అడ్డుగా తన బైక్ ను ఆపి బస్సు డ్రైవర్ పంతం రవీందర్ ను బస్సు ఎందుకు ఆపడం లేదని గొడవ పడి నానా బూతులు తిట్టడంతోపాటు చేతులతో కొట్టాడని డ్రైవర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ తెలుపారు.విధి నిర్వహణలో భాగంగా పెగడపల్లి నుండి జగిత్యాలకు ఆర్టీసీ బస్సును డ్రైవర్ పంతం రవీందర్ నడుపుకుంటూ వస్తుండగా ఎనుగందుల దిలీప్ బస్సు ఆపమని అడగగా ఆపకుండా వెళ్లిపోవడంతో దిలీప్ దాడి చేశాడు.

# పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలి

## పిఆర్‌టియుటిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సునార్కర్ అనిల్ కుమార్



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-**

కొమురం భీం రెబ్బేన మండల శాఖ ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ అతిధిగా సోమవారం రోజు మండలంలోని వివిధ పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగినది పిఆర్టియు సంఘం ఒక విశ్వాసం ఒక భరోసా తో ముందుకు వెళు తుందని రాష్ట్రంలో 80 శాతం ఉపాధ్యాయుల మెంబర్షిప్ కలిగిన అతిపెద్ద సంఘంగా కొనసాగుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తుందని తెలిపారు గత ఎమ్మెల్సీల కంటే భిన్నంగా ఈమధ్య అఖండ మెజారిటీతో గెలిచిన పి ఆర్ టి యు ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి ప్రతి రోజూ ఉపాధ్యాయుల సమస్యలు ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకు వెళ్తూ ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నారనీ ఖాళీగా ఉన్న ప్రధానోపాధ్యాయుల మరియు స్కూల్ అసిస్టెంట్ల పోస్టుల భర్తీకి ప్రమోషన్లకై సీఎం వద్దకు ఫైలు వెళ్లే విధంగా స్వయంగా కృషి చేసినారనీ మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల బదిలీలు 0 1 0 ద్వారా వేతనాలు 317 ఫైల్ క్లియరెన్స్ వచ్చే విధంగా కృషి చేసినారనీ పెండింగ్ బిల్లులు కోసం 1200 కోట్లు రిలీజ్ అయ్యేవిధంగా ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తున్నారనీ తెలిపారు కొద్ది రోజుల క్రితం 180 కోట్లతో మెడికల్ బిల్లులన్నీ క్లియర్ చేయించినారు సంఘం ఉద్యోగ సంఘాలతో జేఏసీ గా ఏర్పడి పెండింగ్ డిఏలు మెరుగైన పిఆర్సి ఇప్పించడానికి ప్రభుత్వం పై తీవ్ర ఒత్తిడి తెస్తున్నారు ఎమ్మెల్సీ కృషి వల్ల త్వరలోనే ఉపాధ్యాయులందరికీ కార్పొరేట్ స్థాయిలో చికిత్స కోసం హెల్త్ కార్డు వస్తుందని తెలిపారు 2003 ఉపాధ్యాయుల పాత పెన్షన్ కోసం సిపిఎస్ రద్దు కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడం జరుగుతుంది బీఈడీ అర్హత కలిగిన ఉపాధ్యాయులకు పిఎస్ హెచ్ఎం ప్రమోషన్లు వచ్చే విధంగా కృషి చేస్తున్నది కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించే విధంగా సంఘం కృషి చేస్తుంది ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు కోసం స్వయంగా ఎమ్మెల్సీ పాల్గొని ఉపాధ్యాయుని ప్రోత్సహిస్తూ గతంలో ఎప్పుడు లేని విధంగా పెద్ద ఎత్తున విద్యార్థులు పాఠశాలలో చేరే విధంగా కృషి చేయడం జరిగింది పాఠశాలలో ఫ్రీ కరెంట్ స్కావెంజర్ నియామకము పి ఆర్ టి యు కృషివల్లే జరిగింది పాఠశాలలో కనీస మౌలిక వసతులు కల్పించే విధంగా సంఘం ప్రాతినిధ్యం చేయడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు ఉపాధ్యక్షులు టీ ప్రవీణ్ మండల అధ్యక్షులు బత్తుల సదానందం మండల ప్రధాన కార్యదర్శిరేగళ్ల వెంకటేశ్వర్లు రాష్ట్ర జిల్లా మండల బాధ్యులు ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు

## స్వామినాథన్ సిఫారసులను అమలు చేయాలి




**అక్షర విజేత కృష్ణ**

కృష్ణ మాగనూర్ సంయుక్తమండలాల అఖిలభారత ఐక్య రైతు సంఘం జనరల్ బాడీ సమావేశం మాగనూరు మండల కేంద్రంలో అఖిల లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మండపంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి డి ఆనంద్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్యవక్తగా ఏఐయుకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి రాము మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ వ్యవహరిస్తున్న రైతు ప్రజా వ్యతిరేక విధానాలకు రైతులకు తెచ్చిన నూతన జాతీయ మార్కెట్ విధానాన్ని రద్దు చేయాలని రైతుల పండించిన పంటలకు మద్దతు ధర గ్యారెంటీ చట్టాన్ని స్వామినాథ్ సిఫారసును అమలు చేయాలని, రైతులు పండించిన వరి పంట కు కింటాలుకు 500 బోనాల ఇవ్వాలని పంట రుణాలు మాఫీ చేసి కొత్త రుణాలు ఇవ్వాలని రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ రెండు లక్షల వరకు ఇంకా చేయలేదన్నారు వెంటనే రైతులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా 2 లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.

ఈ జనరల్ బాడీ సమావేశానికి అఖిలభారత ఐక్య రైతు సంఘం అధ్యక్షులు భగవంతు కార్యదర్శి యాదగిరి ,టియుసిఐ జిల్లా అధ్యక్షులు కిరణ్ ,పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు భాస్కర్ రైతు సంఘం సంయుక్త మండల కార్యదర్శి రాజు, పి వై ఎల్ నాయకులు మల్లేష్, గోపాల్ బాలకృష్ణ భూమా నందు కురువ శంకరప్ప పి ఎల్లప్ప వెంకటప్ప పాల్గొన్నారు

## ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే ఫుడ్ పాయిజన్



**అక్షరవిజేత,దేవరకొండ**

దేవరకొండ మండలం లో ఉన్న ముదిగొండ గిరిజన ఆశ్రమ పాఠశాల లో ఫుడ్ పాయిజన్ అయిందనే విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు రమావత్ రమేష్ నాయక్ దేవరకొండ లోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినులను కలిసి వారి ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లకు అడిగి తెలుసుకొని అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయిందని నిన్న సాయంత్రం పెట్టిన చికెన్ తినడం తోటి వారికి ఫుడ్ పాయిజన్ అయిందని విద్యార్థులు తెలిపారు నిన్న రాత్రి నుండి వారికి వాంతులు విరోచనాలు అయితున్న వారిని ఆసుపత్రికి తరలించకుండా ఉదయం 10 గంటలకు పరిస్థితి చేయి దాటడం తోటి వారిని ఆసుపత్రికి తరలించడం జరిగింది కాంగ్రెస్ ప్రభుత్వము విద్యార్థుల పట్ల ఎంత ఆజాగ్రత్తగా ఉన్నదో దీన్నిబట్టి మనకు తెలుస్తా ఉన్నది విద్యాశాఖ మంత్రిగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే దీనిపై స్పందించాలని గత సంవత్సరం సుమారు 50 మంది విద్యార్థులు చనిపోయిన పట్టించుకోని ప్రభుత్వం ఇకనైనా మేలుకొని విద్యార్థుల పట్ల జాగ్రత్త వహించాలి నాణ్యతలేని చికెన్ తినడం వలన విద్యార్థులు అవస్థత గురయ్యారు ప్రభుత్వం నాణ్యత కలిగినటువంటి కూరగాయలు పండ్లు సరఫరా చేసే పరిస్థితిలో లేదా చేతకాదా ప్రభుత్వ సొమ్మును మీరు హెలికాప్టర్లో తిరుగుతూ మీ జల్సాల కోసం వాడే డబ్బులను విద్యార్థుల బాగు కోసం ఖర్చు చేస్తే ఇలాంటి సంఘటనలు జరగవని ఇక మీదట ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని బిఆర్ఎస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాం. వారితోపాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు మకం చంద్రమౌళి, బాబా, గణేష్, రవి తదితరులు ఉన్నారు.

## ప్రయాణ ప్రాంగణంలోకి పోవాలంటే భయమేస్తుంది!

**సంబంధిత అధికారులు జర పటించుకోండి సారు!!**




**అక్షర విజేత, శివంపేట.**

శివంపేట మండల కేంద్రంలోని చెంది మరియు ఉసిరిక పల్లి ప్రయాణ ప్రాంగణం లో స్లాబ్ మరియు సజ్జ పిల్లర్ కూలిపోయి శిథిలావస్థలో ఉంది. ప్రజా ప్రతినిధులు అధికారులు ఉదాసీనత కారణంగా ఉసిరిక పల్లి చంది ప్రయాణ ప్రాంగణం ప్రయాణికులకు కష్టాలు తప్పడం లేదు వానొచ్చిన ఎండలు మండిన రోడ్లపైనే నిలబడాల్సిందే. కూర్చోవడానికి ఇబ్బంది పడుతున్నారు . చంటి పిల్లలు వృద్దుల పరిస్థితి మరి దారుణం. సుమారు రెండు దశాబ్దాలు క్రితం లక్షల వ్యయంతో నిర్మించడం జరిగింది. శిథిలావస్థకు చేరిన తర్వాత ప్రయాణికులు వెళ్లిన దాకాలు లేవు . దీన్ని ప్రాంగణమంతా చెట్లు బాగా ఏపుగా పెరిగి ఒక అడవిలో దర్శనమిస్తుంది . ప్రయాణికులకు నీడ సౌకర్యం లేక అసౌకర్యానికి గురవుతున్నారు . ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఆర్టీసీ ఉన్నత అధికారులు ఈ ప్రయాణ ప్రాంగణం నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## మహిళా సాధికారతే ప్రభుత్వ ధ్యేయం

### రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి

### ఘనంగా ఇందిరా మహిళా శక్తి సంబురాలు



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

మహిళల సాధికారతే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి అన్నారు. బోర్గం(పి)లోని భూమారెడ్డి కన్వెన్షన్ హాల్‌లో ఘనంగా జరిగిన ఇందిరా మహిళా శక్తి సంబురాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తో కలిసి వడ్డీ లేని రుణాలు, బీమా చెక్కులను మహిళా సంఘాలకు పంపిణీ చేశారు. మహిళల అభివృద్ధికి సోలార్ ప్లాంట్లు,ఉచిత బస్సులు ప్రయాణం, పెట్రోల్ బంకులు, శక్తి క్యాంటీన్లు, బజార్లు, స్కూల్ యూనిఫాం స్టిచింగ్, ధాన్యం కొనుగోలు కేంద్రాల వంటి అంశాల్లో అవకాశాలు కల్పిస్తున్నామని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి తెలిపారు. వెనుకబడిన మహిళలకు చేయూతగా ఉచిత ఆర్టీసీ ప్రయాణంతో పాటు ఇందిరమ్మ ఇళ్లను మహిళల పేరిట మంజూరు చేస్తున్నట్టు చెప్పారు. నాలుగేళ్లలో మహిళల సంక్షేమానికి రూ. లక్ష కోట్లు ఖర్చు చేయనున్నట్టు ప్రకటించారు. అదే సమయంలో చట్టసభలలో 33% రిజర్వేషన్ల తీర్మానాన్ని కేంద్రానికి పంపినట్టు వెల్లడించారు. కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో 20,547 మహిళా సంఘాలకు రూ. 21.69 కోట్లు రుణాలు మంజూరు చేశామని, రూరల్ నియోజకవర్గంలో 5,781 సంఘాలకు రూ. 5.91 కోట్లు ఇచ్చినట్టు వివరించారు. ఈ వేడుకలలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి, డీఆర్డీఓ సాయాగౌడ్, పీసీసీ డెలికెట్ శేఖర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పోలసాని శ్రీనివాస్, డీసీసీ డెలికెట్ ధర్మగౌడ్, యూత్ నాయకులు ఉమ్మాజీ నరేష్, మాజీ ఐ సి డి ఎం ఎస్ చైర్మన్ మునిపల్లి సాయరెడ్డి, మాజీ ఎంపీపీ కంచెట్టి గంగాధర్, వివిధ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అమృత పూర్ గంగాధర్, నవీన్ గౌడ్, ఎల్లయ్య, సాయరెడ్డి, సొసైటీల చైర్మన్లు రామచంద్ర గౌడ్ నల్ల చంద్రశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజేందర్, శ్రీనివాస్, జిల్లా, మండల మహిళా సమాఖ్యల ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## నూతన ఎస్ఐని సన్మానించిన గౌడ సంఘ సభ్యులు

**అక్షరవిజేత, ఏర్గట్ల**

: ఇటీవల ఏర్గట్ల పోలీస్ స్టేషన్ లో నూతన ఎస్ఐ గా బాధ్యతలు చేపట్టిన పడాల రాజేశ్వర్ ను మండలంలోని తాళ్ళా రాంపూర్ గ్రామానికి చెందిన గౌడ సంఘ సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శాంతి భద్రత విషయంలో తమ సహకారం ఉంటుందని ఎస్సైకి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామగౌడ్, మాజీ ఎంపీటిసి సభ్యుడు దిబ్బ సుదర్శన్, గౌడ సంఘ సభ్యులు ఎంగాలి గంగాధర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.



## నవాబుపేట్ అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు చర్యలు తీసుకోండి.

**డిప్యూటీ తహశీల్దార్ కి వినతి పత్రం అందజేసిన గ్రామస్థులు**



**అక్షర విజేత: చిగురుమామిడి**

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని నవాబుపేట్ గ్రామంలోని ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారనీ నవాబుపేట గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామంలోని వాగులో ఇసుక అక్రమంగా తరలించకుండ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కరీంనగర్ జిల్లాలో చివరి గ్రామం అవ్వడం తో సిద్దిపేట జిల్లాతో సరిహద్దు పంచుకుంటూ ఉంది కాబట్టి అక్రమాదారులు ఎవరు పట్టించుకోరు అనే ధీమాతో ఎదెచ్చగా ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారన్నారు అలాంటి వారిపైన ప్రత్యేక దృష్టి పెట్టి ఇసుకను తరలించకుండా తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు ఇసుక తరలింపు వలన భూగర్భ జలాలు అడుగంటి నీటి కొరత ఏర్పడే అవకాశం ఉంది దాని వలన వ్యవసాయంలో కూడా నీటి కొరత ఏర్పడే అవకాశం ఉంది కాబట్టి పర్యావరణ దృష్ట్యా సానుకూలంగా ఆలోచించి ఇసుక అక్రమ రవాణాను అరికట్టే చర్యలు తీసుకోవాలని అంతే కాకుండా నవాబుపేట గ్రామ వాగుకి సరిహద్దు లు నిర్ణయించాలని చిగురుమామిడి మండల డిప్యూటీ తహసీల్దార్ సంధ్యారాణి కీ గ్రామస్తులు వినతిపత్రం సమర్పించారు ఈ కార్యక్రమంలో పచ్చిమట్ల అజయ్ కుమార్. పిల్లి తిరుపతి. బోయినీ వంశీకృష్ణ. బోయినీ హరీష్. మట్టి ఐలేష్ తదితరులు పాల్గొన్నారు

## ఎలివేటెడ్ కారిడార్ నిధులు కంటోన్మెంట్ అభివృద్ధికే వినియోగించాలి ఎమ్మెల్యే శ్రీ గణేష్



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:**

సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ కంటోన్మెంట్ బోర్డు సీఈవో మధుకర్ నాయక్ తో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సమావేశంలో నియోజకవర్గానికి సంబంధించిన పలు కీలక సమస్యలపై చర్చ జరిగింది. ముఖ్యంగా మర్రి రాంరెడ్డి కాలనీలో వర్షాకాలంలో ఎగువ ప్రాంతాల నుండి వచ్చే నీటితో ముంపు సమస్యను పరిష్కరించేందుకు, రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం కోసం వచ్చే రూ. 303.62 కోట్ల నిధులను ఈ నాలాల విస్తరణ పనులకు వినియోగించాలని ఆయన కోరారు. అలాగే, దోబీ ఘాట్‌లో ఏర్పాటు చేయనున్న స్పోర్ట్స్ కాంప్లెక్స్‌కు సంబంధించిన లేఖను రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీకి త్వరితగతిన పంపించాలని సీఈవోను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్స్ వినియోగానికి కంటోన్మెంట్ బోర్డు ఇచ్చే ఎన్ ఓ సి ప్రక్రియను సులభతరం చేయాలని సూచించారు. ఇంకా, కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఇప్పటివరకు వెటర్నరీ హాస్పిటల్ లేని పరిస్థితి నేపథ్యంలో, ప్రజల అవసరాల దృష్ట్యా ఒక వెటర్నరీ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశం ద్వారా కంటోన్మెంట్ ప్రాంత అభివృద్ధి పట్ల ఎమ్మెల్యే కృషి స్పష్టమవుతోంది.

# కల్తీ కల్లు తాగి చనిపోయిన కుటుంబాలకు పాతిక లక్షల రూపాయలు నష్ట పరివారం ఇవ్వాలి

**కల్లులో కల్తీ చేసి అమ్ముతున్న కల్లు కాంట్రాక్టర్లను కఠినంగా శిక్షించాలి**

**సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాసరావు డిమాండ్**

అక్షర విజేత ఖమ్మం 3టౌన్:-

కల్లులో కల్తీ చేసి అమ్ముతున్న కల్లు కాంట్రాక్టర్లను కఠినంగా శిక్షించాలి

చనిపోయిన కుటుంబాలకు పాతిక లక్షల రూపాయలు నష్టపరిహారాన్ని ఇవ్వాలి అని సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాసరావు అన్నారు. ఈరోజు సిపిఎం ఖమ్మం 3 టౌన్ కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాదులో కల్లు దుకాణాలలో కల్తీ కల్లు తాగి 9 మంది ప్రాణాలను కోల్పోయారు. దాని నిరసిస్తూ సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో 3 టౌన్ లో కళ్ళు దుకాణం ముందు నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభకు సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కార్యదర్శివర్గ సభ్యులు షేక్ హిమామ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాసరావు మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో పేద కార్మికులు పొద్దస్తమానం కాయకష్టం చేసి సాయంత్రం పూట సేద తీరటం కోసం తక్కువ ధరకు అమ్ముతున్న కల్లుని తాగటం జరుగుతుంది అలాంటి కల్లులో కాంట్రాక్టర్లు కల్తీ చేసి అమ్ముతున్నారు గ్రామాల నుండి గీత కార్మికుల ద్వారా ఈత చెట్లు తాటిచెట్ల ద్వారా వచ్చే కల్లును కాకుండా కృత్రిమంగా కల్లును తయారుచేసి దాంట్లో క్లోరిన్ కలిపి కల్లును తయారు చేస్తున్నారు తాగే వాళ్లకు మత్తెక్కటం కోసం ఆ మత్తు పదార్థాన్ని వాడటం జరుగుతుంది దానివలన కల్లు తాగిన వాళ్ళు మరణిస్తా ఉన్నారు ఇలా చాలా సందర్భాలలో కల్తీకల్లుతాగి పేద కార్మికులు మరణించడం జరిగింది. కానీ ప్రభుత్వం నమ్మక నీరెత్తినట్టుగా కాంట్రాక్టర్ల



వైపే మొగ్గు చూపుతుంది వాళ్ళ కొమ్ముకాస్తూ ఉంటుంది . అలాగే మరణించిన వారు ఎవరైతే ఉన్నారో వారి కుటుంబాలకు పాతిక లక్షలు రూపాయలు ఎక్స్గ్రేషియా ప్రకటించాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు వీరబాబు, శీలం వీరబాబు, బండారు యాకయ్య, పోతురాజు జార్జి, సారంగి పాపారావు, కొట్టే అలివేలు, వేల్పుల నాగేశ్వరరావు, బండారు సునీత, సోమనబోయిన వెంకటేశ్వర్లు,హెచ్ పీరయ్య, హెచ్ బుజ్జి, గణపనేని పున్నయ్య, పంది స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 94 ఫిర్యాదులు



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 94 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్లతో పాటు మెప్మా పీ.డీ రాజేందర్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కోరుట్ల ఎస్ ఐ చిరంజీవిని ఘనంగా సన్మానించిన డాక్టర్ పేట భాస్కర్



అక్షర విజేత కోరుట్ల ప్రతినిధి

కోరుట్ల నూతన ఎస్ ఐ చిరంజీవి ని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ అనంతరం ఘనంగా సన్మానించారు. సోమవారం కోరుట్ల పోలీస్ స్టేషన్ లో ప్రజాసంఘాల జేఏసీ నాయకులతో ఎస్ఐ ని కలిసి ఘనంగా సన్మానించిన పేట భాస్కర్ మాట్లాడుతూ పట్టణంలో, మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా యువతను ప్రజలను సమన్వయం చేయాలని ఈమధ్య కోరుట్లలో క్రైం పెరగడం వల్ల ప్రజల్లో భయాందోళనలు పెరుగుతున్నాయని వాటిని అదిగమించాలని ఆశిస్తున్నట్లు పేట భాస్కర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లా ఉపాధ్యక్షుడు బండారి శంకర్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎలిశెట్టి గంగారెడ్డి,జిల్లా సలహాదారు వెంకటేశ్వరరావు, నియోజకవర్గ అధ్యక్షులు సుతారి రాజేందర్, డివిజన్ నాయకులు పాతర్ల నర్సయ్య, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# రూ.20 కోట్లలతో పటాన్చెరులో ఆడిటోరియం

**త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం**
**ఆడిటోరియానికి మాజీ ప్రధాని పివి నరసింహారావు పేరు..**
**ఆడిటోరియానికి ఎదురుగా పివి కాంస్య విగ్రహం..**
**ఆధునిక వసతులు.. 4000 మంది సీటింగ్ సామర్థ్యం..**
**పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి.**





అక్షర విజేత పటాన్చెరువు

భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా 20 కోట్ల రూపాయలతో పటాన్చెరు పట్టణంలో చేపడుతున్న ఆడిటోరియం నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని.. ఆధునిక వసతులతో అందరికీ ఉపయోగపడేలా 4000 మంది సీటింగ్ సామర్థ్యంతో ఆడిటోరియం నిర్మిస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం సాయంత్రం పటాన్చెరు పట్టణంలోని బ్లాక్ ఆఫీస్ ప్రాంగణంలో నిర్మిస్తున్న ఆడిటోరియం పనులను జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో విప్లవాత్మక ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడు.. తెలంగాణ గొప్పతనాన్ని విశ్వవ్యాపితం చేసిన దేశ మాజీ ప్రధాని పీవీ నరసింహారావు పేరుని ఆడిటోరియానికి పెడుతున్నట్టు ఆయన తెలిపారు. అదే విధంగా ఆడిటోరియానికి ఎదురుగా పివి కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. భవిష్యత్తు తరాలకు పీవీ నరసింహారావు గొప్పతనాన్ని తెలియజేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో సమావేశాలు, సమీక్షలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సదస్సులు నిర్వహించుకునేందుకు వీలుగా 6000 స్క్వేర్ ఫీట్స్ సామర్థ్యంతో రెండు అంతస్తుల్లో 2 వేల మంది చొప్పున 4 వేల మంది సీటింగ్ సామర్థ్యంతో.. ఆధునిక సౌండ్ సిస్టం ఏర్పాటు చేసి ఆడిటోరియాన్ని అందంగా తీర్చిదిద్దబోతున్నట్లు తెలిపారు. ఆడిటోరియం నిర్మాణానికి గతంలో ఫార్మా పరిశ్రమ 8 కోట్ల రూపాయలు, అరబిందో సంస్థ రెండు కోట్ల రూపాయల %జూ=% నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఇటీవల జిహెచ్ఎంసి నుండి నాలుగు కోట్ల రూపాయలు నిధులు మంజూరయ్యాయని తెలిపారు. వివిధ పరిశ్రమల సహకారంతో మిగిలిన 6 కోట్ల రూపాయల నిధులు ఆడిటోరియం అభివృద్ధికి కేటాయించనున్నట్లు తెలిపారు.

అతి త్వరలో నిర్మాణ పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఈఈ సురేష్, డిఈ నరేందర్ ఏఈ శివ కుమార్, తదితరులు పాల్గొన్నారు.


# పేదవాడి సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యంకప్పాటి పాండురంగా రెడ్డి



అక్షర విజేత మహేశ్వరం

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా బాచుపల్లిలో లబ్ధిదారుల ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి ఇందిరమ్మ కమిటి సభ్యులుతో కలసి ముగ్గుపోయించి భూమి పూజ చేసారు. ఈ సందర్భంగా పాండురంగా రెడ్డి మాట్లాడుతూ సొంతిల్లు నిర్మించుకోవడం అనేది ఎలాంటి వారికైనా ఒక అపురూపమైన కల.మరి పేదలకు సొంతిల్లు నిర్మించుకోవడం అనేది జీవితంలో చాలా పెద్ద కల. పేదలకు, గూడు లేనివారికి సొంతింటి కలను నిజం చేయడానికి తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్లు బాచుపల్లి గ్రామానికి ఇప్పటివరకూ 35 ఇళ్ళు మంజూరు అయ్యావని, మంజూరు అయిన వాటికి ప్రొసీడింగ్ ఇవ్వడం జరిగింది అందులో 30 ఇండ్లు వరకు నిర్మాణం మొదలు పెట్టడం జరిగిందని అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం రాకమునుపు ఎన్నికల్లో ప్రతి పేదవాడికి రెండు పడకల గది నిర్మించి ఇస్తామని చెప్పి గత పది సంవత్సరాలలో మండలం ఏ ఒక్కరికి మచ్చుకకైనా కెసిఆర్ చెప్పినట్లుగా కాని ప్రభుత్వం ద్వారా రెండపడకల గది మంజూరు, చేయలేదు ఇవ్వలేదు అని అన్నారు.కాని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీమేరకు ప్రతి పేదవాడికి పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసింది అని పాండురంగా రెడ్డి,అన్నారు. ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చేవులపల్లి కృష్ణ, ఉపాధ్యక్షుడు యాలాల రాఘవేందర్, ఇందిరమ్మ కమిటీ అధ్యక్షుడు మలగల విజయ్, సభ్యులు అనేగౌని నవీన్ గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పగడాల సుధాకర్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కత్తుల శ్రీశైలం, మైనార్టీ సెల్ అధ్యక్షుడు జంగిర్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కటం దేవేందర్ గౌడ్, పగడాల భాస్కర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మద్దెల శ్రీశైలం,గ్రామ పెద్దలు సిరిగిరి కిరణ్ కుమార్ చారి, కుమారి శ్రీనివాస్ పాల్గొనడం జరిగింది,కప్పాటి పాండురంగా రెడ్డి,రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్

# తప్పుడు కేసుపై పునర్విచారణ చేయాలని సీపీకి బాధితుల ఫిర్యాదు



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

అక్రమంగా అట్రాసిటీ కేసు పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్న సిరికొండ మండలం కొండాపూర్ మాజీ ఎంపీటీసీ చందర్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ బాధితులు సోమవారం పోలీస్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. బాధితులు కొండాపూర్ గ్రామానికి చెందిన గున్నాల మురళీ గౌడ్,భార్య సుజాత, కొడుకు భార్గవ్ గౌడ్ తో కలసి ప్రజావాణిలో ఫిర్యాదు చేయగా సీపీ సానుకూలంగా స్పందించి విచారణ జరిపి తగు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారని బాధితులు తెలిపారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ గతంలో తమకు ఇందిరమ్మ హయంలో ప్రభుత్వ భూమిని బ్రతుకుతెరువు కోసం ఇవ్వడం జరిగిందని, అట్టి భూమిపై కన్నేసిన కొండాపూర్ మాజీ ఎంపీటీసీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో తన పలుకుబడిని ఉపయోగించి, అక్రమంగా ఆక్రమించుకోవడం జరిగిందని ఆరోపించారు. రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై రికార్డులను తారుమారు చేసేందుకు ప్రయత్నం చేశారన్నారు. తమ వద్ద భూమికి సంబంధించిన పాత, కొత్త పాస్ బుక్ లు ఉన్నప్పటికీ, మమ్మల్ని భూమి వైపు వెళ్లకుండా భయభ్రాంతులకు గురి చేశారన్నారు. మాకు రైతుబంధు కూడా రాకుండా అధికారులతో కుమ్మక్కై నిలిపి వేయించారన్నారు. ఆక్రమించుకున్న విషయం తెలుసుకున్న మేము కుటుంబ సభ్యులతో అక్కడికి వెళ్లి నిలదీయడంతో వారి మనుషులతో దాడి చేయడమే కాకుండా పోలీసులతో కుమ్మక్కై తమపై అక్రమంగా అట్రాసిటీ కేసు నమోదు చేయించారని ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండు సంవత్సరాలుగా కేసు గురించి కోర్టు చుట్టు తిరుగుతున్నామని, కోర్టు చుట్టూ తిరుగుతూ తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. మాకు ప్రాణ భయం ఉందని, దీనిపై తదుపరి సమగ్ర విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని లేదంటే చావే శరణ్యమని అన్నారు. మాజీ ఎంపీటీసీ అరాచకాలపై గతంలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఉండడంతో అధికార పార్టీ ఎంపీటీసీపై ఏలాంటి చర్యలు తీసుకోలేకపోయారని వాపోయారు. ఇదే విషయాన్ని ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ దృష్టికి తీసుకెళ్లామని, రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డికి మా ఆవేదనను వెలిబుచ్చుకున్నామని, ఇకనైనా మాకు న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు. మాభూమిని కొనుగోలు చేశానని తప్పుడు ప్రచారం చేస్తున్న మాజీ ఎంపీటీసీపై చర్యలు తీసుకొని మాకు జీవనాధారమైన భూమిని మాకు ఇప్పించాలని కోరుతున్నామన్నారు.

## సుందరగిరి పరిధిలో వెళ్తున్న నాలుగు వరసల రహదారి నిర్మాణం ప్రత్యామ్నాయ దారి గుండా వేయాలి

### గ్రామస్తులందరి ఏకగ్రీవ తీర్మానం



కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని సుందరగిరి గ్రామంలో రైతు వేదికలో సుందరిగిరి గ్రామస్తులు సమావేశం నిర్వహించుకున్నారు. హుస్నాబాద్ నుండి కొత్తపల్లి వరకు వంద ఫీట్లు నాలుగు వరుసల రహదారి నిర్మాణం కొరకు సుందరగిరి గ్రామంలో ప్రధాన రహదారి గుండా కాకుండా ప్రత్యామ్నాయంగా వేయాలని సుందరగిరి గ్రామంలో నాలుగు వరుసల రహదారి నిర్మాణం వల్ల తమ ఇండ్లు పూర్తిస్థాయిలో కోల్పోతున్నామని గ్రామస్తులు వాపోయారు, లక్షలాది రూపాయలు వెచ్చించి, ఇళ్ల స్థలాలు కొనుక్కొని ఇల్లు నిర్మాణం చేపట్టామనన్నారు .ఈ నాలుగు వరుసల రహదారిని నిర్మాణం వల్ల సర్వసం కోల్పోవుచున్నామని ప్రభుత్వం ఈ రహదారి నిర్మాణం కొరకు పునరాలోచన చేయాలన్నారు. ఇంత పెద్ద ఎత్తున నష్టపోతున్నందున రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లి ఇట్టి నాలుగు వరుసల రహదారి నిర్మాణం ప్రత్యామ్నాయ మార్గం ద్వారా ఏర్పాటు చేయాలని సుందరగిరి గ్రామంలోని ఇల్లు కోల్పోతున్న బాధితులు అందరూ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు
ఈ సమావేశంలో హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఓరుగంటి భారతీ దేవి, మాజీ సర్పంచ్ శ్రీమూర్తి రమేష్,మహిళలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మందుబాబులకు కేరాఫ్ అడ్రస్‌గా ఫంక్షన్ హాల్

### పంక్షన్ హాల్ పనులు పూర్తి చేయాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్





**అక్షర విజేత గజ్వేల్ :**

మందుబాబులకు కేరాఫ్ అడ్రస్ గా ఫంక్షన్ హాల్ మారిందని కొండ పోచమ్మ మాజీ డైరెక్టర్ బి అర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దాచారం కనకయ్య అన్నారు. సోమవారం జగదేవపూర్ మండల కేంద్రంలోని రూ .1కోటి 20 లక్షల రూపాయల వ్యయం తో నిర్మితమవుతున్న ఫంక్షన్ హాల్ పనులను మండల బి అర్ ఎస్ పార్టీ నాయకులతో కలిసి కొండ పోచమ్మ మాజీ డైరెక్టర్ బి అర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దాచారం కనకయ్య పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ పేద మధ్య తరగతి ప్రజలను దృష్టిలో ఉంచుకొని గులాబీ అధినేత మాజీ సీఎం కేసీఆర్ దూరదృష్టితో గ్రామాల్లో ఫంక్షన్‌హాళ్లను అత్యాధునిక హంగులతో నిర్మించాలని గ్రామాల్లో శుభకార్యాలు పెండ్లిళ్లు చేసుకునేందుకు వీలుగా ఉంటుందని అప్పటి మాజీ సిఎం కేసీఆర్ ప్రభుత్వంలో మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మించిన విషయం తెలిసిందే దాంట్లో భాగంగానే

మండలంలో రూ.1కోటి 20లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన పంక్షన్ హాల్ పనులు చివరి దశకు చేరుకున్నాయని మిగిలిన 5% పనులు పూర్తి చేసి పేద ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.మాజీ సీఎం కేసీఆర్ ప్రభుత్వంలో 95 % ఫంక్షన్ హాల్ పనులు పూర్తిచేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం 5% పూర్తి చేయలేని పరిస్థితి నెలకొంది అని చెప్పారు. అబద్ధాలు చెప్పడం తప్ప అభివృద్ధి పనులు చేసిందేమీ లేదని వారు సూచించారు.కాంగ్రెస్ వ్యయం లో మాత్రం మందు బాబులకు అడ్డగా పశువులకు సంతగా మారిందని పేర్కొన్నారు.ఈ ఫంక్షన్ హాల్ లో ఎటు చూసినా బీరు సీసాలు కాల్చిపడేసిన బీడీలు సిగరెట్లు గుట్కా ప్యాకెట్లు, పశువుల మేతకు గడ్డి నిల్వ ఉంచారని అన్నారు.ఫంక్షన్ హాల్ ప్రాంతం దూరం కావడంతో గంజాయి కూడా పిలుస్తున్నట్లు స్థానికులు చెప్తున్నారు. ఇంత జరుగుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని స్థానికులు చెబుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మిగిలిన పనులను పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల మాజీ కో ఆప్షన్ ఏక్బల్, మునిగడప మాజీ సర్పంచ్ బాలక్ష్మి ఐలయ్య,మండల యూత్ విభాగం అద్యక్షులు బాలకృష్ణ,బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇస్మాయిల్, బషీర్,రాజు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదం కరంగా పొలంలో వేలాడుతున్న విద్యుత్ తీగలు

### ఎలాంటి ప్రమాదం జరగకముందే అధికారులు చర్యలు తీసుకోవాలి



**అక్షర విజేత బిచ్కుంద**

కామారెడ్డి జిల్లా బిచ్కుంద నుండి దల్తాపూర్ కు వెళ్లే దారిలో పొలంలో విద్యుత్ తీగలు కిందికి వేలాడి ప్రమాదకరంగా మారాయి. చేతులెత్తితే తగిలేలా విద్యుత్ తీగలతో ప్రజలకు పొంచి ఉంది. దీనికి తోడు విద్యుత్ తీగలు చెట్టు కొమ్మలో ఇరుక్కుని ఉన్నాయి. వర్షాకాలం కావడంతో షాక్ సర్క్యూట్ జరిగే అవకాశం ఉందని, వ్యవసాయ పనుల కోసం రైతులు అటువైపు వెళితే ప్రమాదవశాత్తు చేతులు పైకెత్తితే విద్యుత్ తీగలు తగిలి షాక్ తలిగే అవకాశాలు ఉన్నాయని రైతులు వాపోతున్నారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగకముందే అధికారులు స్పందించి విద్యుత్ తీగలను సరిచేయాలని వారు కోరుతున్నారు.

# బైండ్ల కుల సంగం ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి పత్రం

**అక్షర విజేత పటాన్చెరువు**

బైండ్ల కుల సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ మరియు సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి హాజరై జిల్లా కలెక్టర్ కి, సంగారెడ్డి ఆర్.డి.ఓ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది సంగారెడ్డి జిల్లాలోని వివిధ మండలాలలో మండల తహసిల్దార్లు బైండ్ల కులస్తులకు వారి కులం ఎస్.సి బి కేటగిరి లో బైండ్ల (10) పేరుతో ఇవ్వడానికి రకరకాల కారణాలు చూపి నిరాకరిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎస్సీ వర్గీకరణలో బైండ్ల కులస్తులు ఎస్సీ బీ కేటగిరీలో సీరియల్ నెంబర్ 2 బైండ్ల కేటగిరికి చెందినవారు. నుదుటిన బొట్టు పెట్టుకొని గ్రామాలలోని గ్రామదేవతలను పూజిస్తూ రేణుక ఎల్లమ్మ దేవిని కుల దైవంగా కొలుస్తూ ఎల్లమ్మ దేవి కథలు చెబుతూ ఉండే బైండ్ల కులస్తులు నిజమైన హిందువులు వారు వారి కులం పేరుతో ఎస్సీ సర్టిఫికెట్ తీసుకోవడానికి 100% అర్హులు. కానీ దురదృష్టవశాత్తు కదిలి మండలం మరియు మరికొన్ని మండలాల తహసిల్దారులు వారిని రకరకాల ప్రశ్నలతో వారి కులం పేరుతో సర్టిఫికెట్లు ఇవ్వడానికి నిరాకరిస్తున్నారు.అందువలన బైండ్ల కులసంగం ఆధ్వర్యంలో ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగింది. నిజమైన ఎస్సీలైన బైండ్ల వారికి కులం సర్టిఫికెట్లు ఇవ్వకుండా రిజర్వేషన్ ఫలాలకు దూరం చేస్తూ, అన్య మతస్తులకు ఎస్.సి కులం సర్టిఫికెట్లు ఇస్తూ అక్రమంగా రిజర్వేషన్ ఫలాలు పొందుతున్న వారిని ప్రశ్నించకుండా అసలైన బైండ్ల కులస్తులకు ఇవ్వకపోవడం విచారకరమని వారు తెలిపారు. మా కులంలో అయినా సరే ఎవరైనా అన్య మతాలు స్వీకరిస్తే వారికి



ఇవ్వకపోతే మేము ప్రశ్నించమని, కానీ నిజమైన బైండ్ల హిందూ బంధువులకు ఇవ్వకపోతే ప్రశ్నిస్తామని అవసరమైతే ధర్నాలు చేస్తామని, కులం సర్టిఫికెట్లు సాధించడం మా హక్కు అని సాధించేవరకు వదలమని తెలియజేశారు. ఇకనుండి అయినా సంగారెడ్డి జిల్లాలోని అందరు తహసిల్దార్లు బైండ్ల కులస్తులను వారికి వారి కులం సర్టిఫికెట్ ఇవ్వాలని ఆదేశాలు చేశారు.

## ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని జేసికి ఎల్ హెచ్‌పీఎస్ వినతి



**అక్షర విజేత ఖమ్మం:-**

జిల్లాలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని కోరుతూ సోమవారం జాయింట్ కలెక్టర్ కు లంబాడి హక్కుల పోరాట సమితి బి నంగారా బేరి (ఎల్ హెచ్ పి ఎస్ ) రాష్ట్ర అధ్యక్షుడు బానోతు బద్రు నాయక్ వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద నమోదైన చాలా కేసులు నిర్వీర్యం చెందుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాజకీయ ప్రేరేపిత కేసులు మాత్రం రిమాండ్ వరకు పోతున్నాయని తెలిపారు. అసలైన పేద వర్గాల ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు ఫాల్స్ కేసులుగా పోలీసు అధికారులు తేల్చిపడేస్తున్నారని , విమర్శలు , ఆరోపణలు వస్తున్నాయని వీటిపై దృష్టి సారించి , తగిన న్యాయం చేకూర్చాలని కోరారు. అదేవిధంగా తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసిన తరహాలోనే వాటిని రెవెన్యూ గ్రామాలుగా ప్రకటించి , తండాల సమగ్ర అభివృద్ధి కోసం నిధులు విడుదల చేసి , ప్రణాళిక బద్ధంగా పనులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.యుద్ధ ప్రతిపాదికపై ఈ అంశాలపై దృష్టి సారించి , చర్యలు చేపట్టాలని సూచించారు. వినతిపత్రం సమర్పించిన బృందంలో ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు రవీందర్ , శ్రీనివాస్ , నాగేందర్ , రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జర్నలిస్టుల ఇళ్లస్థలాలకు సత్వర పరిష్కారం

**-మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.**
**-త్వరలో రాష్ట్రవ్యాప్తంగా అక్రిడేషన్ కార్డుల జారీ.**
**-జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ కట్టుబడి ఉంది.**
**-రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**
**-టి యు డబ్ల్యూ జే టీజేఎఫ్ ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటి కి వినతి.**



**అక్షర విజేత ఖమ్మం:**

ఖమ్మం జర్నలిస్టుల ఇళ్ల స్థలాల ప్రక్రియకు సత్వరమే పరిష్కారం లభిస్తుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టి జె ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి ఆధ్వర్యంలో సోమవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నివాసంలో మంత్రిని కలిసి వినతి పత్రం అందజేశారు.

ఖమ్మం జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ఇండ్ల స్థలాలు, అక్రిడేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, తదితర సమస్యలను యూనియన్ నాయకులు మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పందిస్తూ ఖమ్మంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు అంశం చాలా ప్రాముఖ్యమైనదని, ఈ సమస్యను సత్వరమే పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని, ఎవరు కూడా అధర్య పడాల్సిన అవసరం లేదని, రాష్ట్రవ్యాప్తంగా అక్రిడేషన్ కార్డుల ప్రక్రియ పూర్తి చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జే (టీజేఎఫ్) జాతీయ నాయకులు వెన్నబోయిన సాంబశివరావు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, వెలుగు ప్రశాంత్ రెడ్డి, ఆర్ టి వి ఉదయ్, టి. ఎస్.చక్రవర్తి , సీనియర్ నాయకులు రామ్ శెట్టి విజేత, మందుల ఉపేందర్,హరీష్, శ్రీధర్ శర్మ, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి ఉపాధ్యక్షులు ముత్యాల రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్ష కార్యదర్శులు యల్లమందల జగదీష్, కర్రీష అశోక్, కెమెరామెన్ అసోసియేషన్ అధ్యక్షులు నాగరాజు, నాయకులు మూల జీవన్ రెడ్డి, మెట్రో వెంకటరెడ్డి, పానకాలరావు,అంతోటి శ్రీనివాస్, వెంకటకృష్ణ, మోహన్, గోవిందు, వంగూరి ఈశ్వరి, తిరుపతిరావు, వుల్లోజు రమేష్, నల్లమోతు శ్రీనివాస్, ఆర్ టి వి.శేఖర్ , సాయి, సీకే న్యూస్ ఉపేందర్, పులి శ్రీను, పెంటి వెంకటేశ్వర్లు, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, ఎస్ .
డి.యాదగిరి,అప్పారావు, శ్రీధర్, వేణుగోపాల్, పి.వి. సునీల్, సతీష్, సాయి కార్తీక్, గణేష్, మురళి, కళ్యాణ్, నున్న నాగేశ్వరరావు, ఎం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించాలి

-డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు.
-రాజకీయాలకతీతంగా పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు.
-6,632 కోట్లు ఖర్చు చేసి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం.
-మధిర నియోజకవర్గంలోని 4590 స్వయం సహాయక సంఘాల సభ్యులకు 5 కోట్ల 93 లక్షల వడ్డీ లేని రుణాల చెక్కులు.
-చింతకాని మండలంలో పర్యటించి మధిర నియోజకవర్గం స్థాయి ఇందిరా మహిళా శక్తి సంబరాలలో పాల్గొని, చింతకాని మండల ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేసిన డిప్యూటీ సిఎం.






**అక్షర విజేత చింతకాని:**

మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించాలని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు.

రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు సోమవారం చింతకానిలో పర్యటించి రాష్ట్ర సెర్ప్ సిఈఓ డి. దివ్య, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లతో కలిసి మధిర నియోజకవర్గం స్థాయి ఇందిరా మహిళా శక్తి సంబరాలలో పాల్గొని వడ్డీ లేని రుణాల చెక్కులు, లోన్ భీమా, ప్రమాద భీమా చెక్కులు, చింతకాని మండలానికి చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూప్రజల అవసరాలు తీర్చడం కోసం ప్రభుత్వం రెండు కీలక నిర్ణయాలు తీసుకుందని, ఇండ్లు లేని నిరుపేదలు ఉండటానికి వీలు లేదని, ప్రభుత్వ సహకారంతో ప్రతి పేదవాడికి ఇండ్లు ఉండాలని ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం చేపట్టిందని అన్నారు.

గత పాలకుల హయాంలో ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు నిర్వహించిన పాదయాత్రలో ఇండ్లులేక భయాందోళనలతో గడిపిన ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు మొదటి దశలో 4 లక్షల 50 వేల ఇండ్లు 22 వేల 500 కోట్లతో మంజూరు చేశామని, ప్రతి ఇంటికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు. ప్రతి వారం రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లకు నిధులు విడుదల చేస్తుందని ఎక్కడా కూడా నిధుల సమస్య లేదని అన్నారు. గ్రామ పెద్దలను పిలిచి వారి సమక్షంలో పండుగ వాతావరణంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభం కావాలని అన్నారు. రాజకీయాలకతీతంగా పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. 93 లక్షల పేద కుటుంబాలకు రాష్ట్రంలో సన్న బియ్యాన్ని రేషన్ కార్డు ద్వారా సరఫరా చేస్తున్నామని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. సంక్షేమ హాస్టళ్లలో చదివే విద్యార్థులకు 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్స్ చార్జిలను పెంచామని, 104 చోట్ల యంగ్ ఇండియా సమీకృత గురుకులాలను ఏర్పాటుకు మంజూరు చేసుకున్నామని, మహిళల కోసం 6 వేల 632 కోట్లు ఖర్చు చేసి రాష్ట్రంలో ఎక్కడికి వెళ్ళినా ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని అన్నారు.గత పాలకుల హయాంలో నిర్లక్ష్యంచేసిన వడ్డీ లేని రుణాలను ప్రజా ప్రభుత్వం పునరుద్దరించామని అన్నారు. కోటీ మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలని ఉద్దేశ్యంతో సంవత్సరానికి 20 వేల కోట్ల రూపాయలు మహిళలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. మొదటి సంవత్సరం 21 వేల 632 కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు అందించామని, 5 సంవత్సరాల్లో లక్ష కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని అన్నారు. జూలై 12 నుంచి జూలై 21 వరకు వడ్డీ లేని రుణాల చెక్కులను మహిళలకు పంపిణీ చేస్తున్నామని అన్నారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్ లను ఏర్పాటు చేసి కరెంట్ వ్యాపారం నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామని, మధిర నియోజకవర్గంలో 4 ఎకరాల విస్తీర్ణంలో 2 మెగా వాట్ల ప్లాంట్ ఉత్పత్తి ఒప్పందం చేశామని అన్నారు.

సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ ఏర్పాటు కోసం రైతులు భూమి ఇవ్వడానికి ముందుకు వస్తే ప్రతి సంవత్సరం 35 వేల రూపాయలు లీజు ఇస్తామని చెప్పారు. ఆర్టిసి సంస్థకు అద్దె బస్సులు మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రతి వ్యాపారంలో మహిళలను భాగస్వామ్యం చేసేలా పరిశ్రమ పార్కులో మహిళా సంఘాలకు భాగస్వామ్యం కల్పిస్తున్నామని, అదే విధంగా ఎం.ఎస్.ఎం. ఈ పార్కులు ప్రత్యేకంగా మహిళల కోసం ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. మహిళా సంఘాల సభ్యులకు 2 లక్షల రూపాయల లోన్ బీమా, 10 లక్షల రూపాయల ప్రమాద బీమా కార్యక్రమం చేపట్టిందని అన్నారు. పాఠశాల ఏకరూప దుస్తులు మహిళా సంఘాల ద్వారా కుట్టించి సరఫరా చేస్తున్నామని, మహిళా సంఘాల సభ్యులకు అవసరమైన శిక్షణ ప్రతి మండలంలో అందించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. బహుళ సార్థక ప్రాజెక్టుల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. 20 వేల కోట్ల రూపాయలతో ఆర్ అండ్ బీ రోడ్ల అభివృద్ధికి చర్యలు చేపట్టామని అన్నారు. వడ్డీ లేని రుణాలతో మహిళలు ఆర్థికంగా ఎదగాలని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర సెర్ప్ సిఈఓ డి. దివ్య మాట్లాడుతూ

అందుకున్న విజయం అందరికి పంచుద్దాం అనే నినాదంతో మహిళా సంఘాలలో నూతన సభ్యులను చేర్చాలని, 60 సంవత్సరాలు దాటిన వారు ప్రత్యేక సంఘం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. దివ్యాంగ సంఘం ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. మహిళా సంఘాలకు అందించిన రుణాలు 99 శాతం తిరిగి చెల్లిస్తున్నారని అన్నారు. గత ఏడాది కంటే 2024-25 సంవత్సరంలో 6 వేల కోట్లు అధికంగా రుణాలు తీసుకున్నారని అన్నారు. ప్రతి గ్రూప్ కు 5 లక్షల వరకు వడ్డీ ప్రభుత్వం తిరిగి చెల్లిస్తుందని అన్నారు. ప్రతి నెలా మహిళా సంఘాల సభ్యులు సమావేశం నిర్వహించాలని అన్నారు. ఆర్థికంగా బలోపేతం కావడంతో పాటు ఆరోగ్యంగా మహిళలు బలోపేతం కావాలని అన్నారు. మహిళా సంఘాల సభ్యులు, సంక్షేమ శాఖ అధికారులు సమన్వయంతో పని చేస్తూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందించాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూఏకరూప దుస్తులు కుట్టడం, ఆర్టిసికు అద్దె బస్సులు, ఇసుక రీచ్ ల నిర్వహణ, షీ రాక్స్ సెంటర్, స్త్రీ టీ స్టాల్, సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ ఏర్పాటు వంటి అనేక కార్యక్రమాలను మహిళా సంఘాల ద్వారా నిర్వహిస్తున్నామని అన్నారు. మధిర నియోజకవర్గంలో 4 వేల 800 పైగా ఉన్న మహిళా సంఘాలకు 9 కోట్ల 80 లక్షల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. చింతకాని మండలంలో ఎంపికైన 539 ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు నేడు మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్నామని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వెంటనే గ్రౌండింగ్ చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన నుంచి గృహ ప్రవేశం వరకు ప్రభుత్వ యంత్రాంగం నుంచి పూర్తి సహకారం అందుతుందని, ఇసుక కూడా ఉచితంగా కేటాయిస్తామని అన్నారు.కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ మాట్లాడుతూ వడ్డీలేని రుణాల కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్రంలో మరోసారి డిప్యూటీ సీఎం ప్రవేశపెట్టారని అన్నారు. మహిళల చేతిలో డబ్బులు ఉండాలని లక్ష్యంతో డిప్యూటీ సీఎం అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నారని అన్నారు. అనంతరం మధిర నియోజకవర్గంలోని 4590 స్వయం సహాయక సంఘాల సభ్యులకు 5 కోట్ల 93 లక్షల వడ్డీ లేని రుణాల చెక్కులను అందజేయగా,అందులో చింతకాని మండలం 964 మంది సభ్యులకు ఒక కోటి 22 లక్షలు, బోనకల్ మండలం 853 మంది సభ్యులకు 95 లక్షలు, ముదిగొండ మండలం 1088 మంది సభ్యులకు ఒక కోటి 42 లక్షలు, ఎర్రుపాలెం మండలం 918 మంది సభ్యులకు ఒక కోటి 33 లక్షలు, మధిర మండలం 767అని సభ్యులకు ఒక కోటి రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కులను అందుకున్నారు.మధిర నియోజకవర్గానికి చెందిన 40 మంది స్వయం సహాయక సభ్యులకు చెందిన లోన్ భీమా 36 లక్షల 21 వేల వంద రూపాయల చెక్కును, బోనకల్ మండలం లబ్ధిదారునికి 10 లక్షల ప్రమాద భీమా చెక్కులను, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరి పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, డిఆర్డిఓ సన్యాసయ్య, డిపిఓ ఆశాలత, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డా. కళావతి బాయి, హౌసింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, చింతకాని మండల ఎంపీడీఓ సి. హెచ్. శ్రీనివాస్ రావు, సంబంధిత అధికారులు, మండల సమాఖ్య సభ్యులు, ఏ.పి.ఎం.లు, మహిళలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యవర్గం ఎన్నిక




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నూతన కార్యవర్గాన్ని మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ ఆదేశాల మేరకు జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నూతనంగా అధ్యక్షునిగా ఎన్నికైన రామ్ చందర్ నాయక్ పేర్కొన్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైన ఈ కార్యవర్గంలో ప్రధాన కార్యదర్శిగా ఎ.ఎన్ నరహరి నాయక్, ట్రెజరర్ గా ధరమ్ సింగ్ నాయక్, ఆర్గనైజర్ సెక్రటరీగా ఎల్ రవీందర్ లను ఎన్నుకున్నట్లు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ ఆదేశాల మేరకు వారి ప్రత్యేక చొరవతో ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులందరూ తమపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకొని బంజారా ఐక్యత ఏంటో మరోసారి చాటి చెప్పారన్నారు. అదేవిధంగా ఈ పదవులు తమకు శాశ్వతం కాదని ముఖ్యంగా బంజారా ఉద్యోగుల సమస్యలను అలాగే బంగారు తాండాలలో ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించే అంతవరకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు వస్తామని అన్నారు. బంజారా ఉద్యోగులు అందరూ ఉద్యోగ పరంగా ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్న ధైర్యంగా ముందుకు వచ్చి తమ కార్యవర్గం దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు.

## గుమాస్తా సంఘం కార్యవర్గం ప్రమాణస్వీకారం



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

ఇటీవల నూతనంగా ఎన్నికైన గుమాస్తా సంఘం నూతన కార్యవర్గంచే మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. సోమవారం నగరంలోని శ్రద్దానంద్ గంజ్ లోని గుమాస్తా సంఘం అసోసియేషన్ లో నూతన కార్యవర్గం గుమాస్తా సంఘం అధ్యక్షులు లాండరి బాలాంజయ్య, ఉపాధ్యక్షులు అమంద్ రాజ్ గణేష్, ప్రధాన కార్యదర్శి గట్ల శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి శివకుమార్, కోశాధికారి కొండ వెంకటేశంతో మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, కార్యదర్శి అపర్ణ లు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో సెల్లార్ కమిటీ అధ్యక్షులు తోట దేవేందర్, ప్రధాన కార్యదర్శి హనుమంతు, కోశాధికారి రవికుమార్, దడువాయ సంఘం, హమాలీ సంఘం నాయకులు, గుమాస్తాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తాసిల్దార్ కార్యాలయం ముందు సిపిఐ నాయకులు ధర్నా



**అక్షర విజేత వీపనగండ్ల:**

వీపనగండ్ల మండల పరిధిలోని బొల్లారం గ్రామంలో 618 సర్వే నెంబరు భూములో ముగ్గురు రైతుల అక్రమ పట్టాలను రద్దు చేయాలని సిపిఐ మండల శాఖ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. గ్రామ కంఠంగా ఆ భూమిని ప్రకటించాలని ఆ స్థలాలలో ఇండ్లు నిర్మించుకున్న వారికి పట్టాలు ఇవ్వాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బొల్లారం రెవిన్యూ సదస్సులో ఇచ్చిన భూ ఫిర్యాదులను పరిష్కరించాలని తాసిల్దారు వరలక్ష్మికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అదేవిధంగా 618 సర్వే నెంబర్లు 15 ఎకరాల,15 గుంటల భూమి ఉందన్నారు. గత 30ఏల క్రితం ఆ భూమిని పట్టాదారులు గ్రామస్తులకు ఇళ్లస్థలాల కోసం అమ్మినట్లు తాసిల్దారుకు వివరించారు. రెవిన్యూ రికార్డులలో ఆ భూమిని గ్రామ కంఠం భూమిగా నమోదు చేసి నివాసం ఉంటున్న ఇండ్ల యజమానులకు అనుమతి పట్టాలను ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కు మంత్రి జూపల్లి కృష్ణారావుకు వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. తక్షణమే సమస్యను పరిష్కరిస్తానని తాసిల్దార్ వరలక్ష్మి హామీ ఇచ్చారన్నారు. ఈ సమస్యను పరిష్కరించకుండా రోజులు గడిపితే వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా చేపడతామని సిపిఐ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు వంక గోపాల్,మండల కార్యదర్శి ఎం.కురుమయ్య బొల్లారం గ్రామ శాఖ కార్యదర్శి చలమారెడ్డి నాయకులు వేమన్న,కృష్ణయ్య,తడకల వెంకటస్వామి,శివయ్య,దగడపల్లి కురుమయ్య,దేవరపాగా కురుమయ్య,చిన్న రాముడు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డ్ జారీ ప్రక్రియ నిరంతరం జరుగుతూనే ఉంటుంది..

**అక్షర విజేత నర్సింహులపేట**



మండలంలోని ప్రజలు ఎవరు అధైర్య పడవదని,రేషన్ కార్డుల జారిప్రక్రియ నూతన రేషన్ కార్డు మరియు కుటుంబ సభ్యుల చేర్పులు మార్పులు నిరంతరం జరుగుతూనే ఉంటుందని, ఈరోజే చివరి తేదీ కాదు నిరంతరం జరుగుతూనే ఉంటుంది ప్రభుత్వం తరఫున సోమవారం రోజున అధికారికంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరిగిందని. మీసేవ ద్వారా రేషన్ కార్డులు ఆన్లైన్ చేయడం నిరంతరంగా కొనసాగుతుంది దయచేసి వదంతులు నమ్మొద్దు. కాబట్టి దూర ప్రాంతాలలో ఉన్నటువంటి వారు లేదా ఇతర పనుల్లో ఉన్నటువంటి వారు అందరూ కూడా గమనించి అధైర్య పడవదని , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జినుకల రమేష్ పత్రిక సమావేశంలో తెలియజేశారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

**- తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్**



**అక్షర విజేత గజ్వేల్:**

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో సోమవారం రోజున ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ చేయడం జరిగింది.పాములపర్తి గ్రామానికి చెందిన బైండ్ల సుజాతకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి విడుదలైన 60,000 రూపాయల చెక్కును వారి కుమారుడు బైండ్ల కిషోర్ కుతాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్ అందజేశారు.

## ఆరోగ్యశాఖ నీరు నిల్వ ఉండనీయదు
## - పంచాయతీరాజ్ శాఖ నీరు నిలువ చేస్తుంది



అక్షర విజేత నర్సింహులపేట

మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ఎం.ఎన్.ఆర్. ఈ.జీ.ఎస్ పథకంలో భాగంగా 2025 - 2026 ఆర్థిక సంవత్సరానికి గాను సుమారు 20 లక్షల రూపాయల వ్యయంతో అంతర్గత సిసి రోడ్లు మంజూరు కాగా సంబంధిత కాంట్రాక్టర్ చక చక సిసి కొత్త రోడ్లు కాలనీలో పోశాడు, కొత్త రోడ్లు పోస్తున్నాము అనే నేపంతో గత ఎనిమిది సంవత్సరాల క్రితం పోసిన సిసి రోడ్లపై ట్యాంకర్ల ద్వారా సిసి తరలిస్తుండగా పాత రోడ్లు ధ్వంసం అయ్యి సిసి రోడ్డుపై పెద్ద గుంతలు ఏర్పడి నీరు నిల్వ ఉండి దోమలకు పందులకు ఆవాస ప్రాంతాలుగా మారుతున్నాయి. ఒకవైపు ఆరోగ్యశాఖ వారు వర్షాకాలంలో ఇంటి పరిసర ప్రాంతాలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని హెచ్చరికలు, సూచనలు చేస్తుంటే మరోపక్క పంచాయతీ రాజ్ శాఖ వారు ఉన్న రోడ్లను ధ్వంసం చేసి దోమలకు ఆవాస ప్రాంతాలుగా మారుస్తున్నారు, ఇదే మార్గంలో ఉన్నటువంటి చేతిపంపును రోడ్డు ప్రక్కన ఉన్నదని అధికార పార్టీ మండల అధ్యక్షుని ఆదేశాల మేరకు చేతిపంపును కటింగ్ చేయించి వదిలివేయగా, కాలనీవాసులు సంబంధిత పంచాయతీరాజ్ శాఖ ఏఈ ని చేతి పంపును ఎందుకు తొలగించారని ప్రశ్నించగా అధికార పార్టీ మండల అధ్యక్షుడి ఆదేశాల మేరకు కటింగ్ చేయించానని, సమాధానం చెప్పి వారం రోజుల్లో పునర్ నిర్మాణం చేపిస్తానని చెప్పి, నెల రోజులు అవుతున్న అటువైపు కన్నెత్తి అయిన చూడకుండా పోవడం జరిగింది, (నర్సింహులపేట మండలంలో ప్రభుత్వ అన్ని శాఖల అధికారుల తీరు ఎలా ఉందంటే రాజకీయ నాయకుల ప్రవర్తనతో కక్కలేని మింగలేని పరిస్థితి అధికారులది, మేక తోకనాడించాలి కానీ తోకే మేకను ఆడించిన చందంగా ఉంది,) నెలరోజుల నుండి చేతిపంపు కటింగ్ చేసి వదిలేయడం మూలంగా చిన్నపిల్లలు ఆడుకుంటూ అటువైపు వెళ్లి బోరుబావిలో పడే ప్రమాదం పొంచి ఉంది కావున సంబంధిత ఏ ఈ చేతిపంపును పునర్నిర్మానం చేసి వాడుకలోకి తీసుకురావాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## ప్రజావాణిలో 26 ఫిర్యాదులను స్వీకరించిన పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య 26 ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్.ఐ, సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని, పరిష్కారానికి సూచనలు చేశారు. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని పోలీస్ కమీషనర్ తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నామన్నారు.

## ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే ఐపీఎస్

అక్షర విజేత, గణపురం:

అనధికార చిట్ ఫండ్, అక్రమ ఫైనాన్స్ వ్యాపారం చేస్తూ, ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న సంబంధిత వ్యక్తులపై చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే ఐపీఎస్ హెచ్చరించారు. సోమవారం ప్రజా దివాస్ కార్యక్రమంలో భాగంగా జిల్లా నలుమూల నుంచి వచ్చిన 24 మంది బాధితులు ఎస్పీని కలిసి తమ సమస్యలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురుబాధితులు అనధికార చిట్ ఫండ్,అక్రమ ఫైనాన్స్ ఆగడాలపై ఎస్పీకి పిర్యాదు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో అనుమతుల్లేని,అనధికార చిట్ ఫండ్ ఫైనాన్స్, దందాలు చేసే వారిపై కేసుల నమోదుతో పాటు చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనధికార చిట్ ఫండ్, అక్రమ ఫైనాన్స్ వ్యాపారం వల్ల ఇబ్బందులు ఎదుర్కొనే జయశంకర్ జిల్లా ప్రజలు, తమ సమస్యలను సిసిఎస్/ టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ కు 87126 58108 కు ఫోను ద్వారా తెలుపవచ్చుని,ఎస్పీ పేర్కొన్నారు. పేదలు, సామాన్యప్రజలు ఇబ్బందులకుగురికావద్దనేది పోలీసు శాఖ అభిమతమని ఎస్పీస్పష్టం చేశారు.



# వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటిన కాంగ్రెస్ నాయకులు

మొక్కలు నాటి పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత





అక్షర విజేత బిచ్కుంద

ఈ ఏడాది తెలంగాణ వ్యాప్తంగా 18 కోట్ల మొక్కలు నాటాలని తెలంగాణ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ప్రకృతిని పరిరక్షించాలనే సంకల్పంతో చేపట్టిన 'వనమహోత్సవం-2025' కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "వనమే మనం%ొ% మనమే వనం అని మన పెద్దలు ఎప్పుడో చెప్పారు. ప్రకృతిని మనం కాపాడుకుంటే, ప్రకృతి మనల్ని కాపాడుతుంది" అంటూ పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను నొక్కి చెప్పారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. 'అమ్మ పేరుతో ఒక మొక్కను నాటండి' అనే ముఖ్య మంత్రి పిలుపును గుర్తుచేస్తూ, "అమ్మలు కూడా పిల్లల పేరుతో మొక్కలను నాటండి" అని సూచించారు. అంతేకాకుండా, "ప్రతి ఇంట్లో కనీసం రెండు మొక్కలు నాటండి. మీ పిల్లల్లాగే వాటిని సంరక్షిస్తే తెలంగాణ రాష్ట్రమంతా పచ్చదనంతో నిండిపోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రకృతి పట్ల ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరాన్ని ఉద్ఘాటించారు. ఈరోజు మార్కెట్ కమిటీ ఆవరణలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గంగాధర్, మార్కెట్ కమిటి చైర్మన్ కవిత, వైస్ చైర్మన్ కొంగల శంకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాయిని అశోక్, మండల ఉపాధ్యక్షులు రవి పటేల్, పట్టణ అధ్యక్షులు సాహెల్ సేట్, తెలంగాణ యువజన కాంగ్రెస్ నాయకులు భాస్కర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, అజయ్ పటేల్, నౌషనాయక్, రాజుపాటిల్, ముత్యం, రిజ్వాన్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రామాయణం, మహాభారతం కథలు ప్రజలకు గొప్ప స్ఫూర్తినిచ్చాయి

శ్రీమద్ భాగవతం సినిమా నిర్మాణాన్ని చేపట్టడం చాలా సంతోషంగా ఉంది.
రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి.
రామోజీ ఫిల్మ్ సిటీలో మహా భాగవతం పార్ట్-1 సినిమా ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభం.






అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

రామాయణం, మహాభారతం కథలు ప్రజలకు గొప్ప స్ఫూర్తినిచ్చినందున, సమతుల్య విధానంతో నేడు శ్రీమద్ భాగవతం సినిమా నిర్మాణాన్ని చేపట్టడం చాలా సంతోషంగా ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం రామోజీ ఫిల్మ్ సిటీలో శ్రీమద్ భాగవతం పార్ట్-1 సినిమా నిర్మాణ షూటింగ్‌ను ముఖ్యమంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ 40 సంవత్సరాల క్రితం రామాయణ సీరియల్‌లను చిత్రీకరించి టెలివిజన్‌లో ప్రసారం చేసిన రామానంద్ సాగర్ ఒక చిరస్మరణీయ వ్యక్తి అని, ఆ సీరియల్ సమయంలో ఎవరూ రోడ్లపై ఉండేవారు కాదని, అందరూ ఆ సీరియల్ చూసేవారని గుర్తు చేసుకున్నారు. ఆ సినిమాను చిత్రీకరించిన రామానంద్ సాగర్‌కు సంబంధించిన మోతీసాగర్, అమృత్ ఆకాష్ లు ఈ రోజు రామోజీ ఫిల్మ్ సిటీలో మహా భాగవతం పార్ట్-1 సినిమా నిర్మాణాన్ని చిత్రీకరించడం తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమని అన్నారు. రామాయణం సీరియల్ లాగానే ఈ భాగవతం మహాభారత చిత్రం కూడా అందరి ప్రశంసలు పొంది విజయవంతంగా ముందుకు సాగాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ చిత్రానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని వేళలా అన్ని సహాయ, సహకారాలు అందిస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. రామోజీ ఫిల్మ్ సిటీ అద్భుతమైన చిత్రాలను నిర్మించడంలో అంతర్జాతీయ స్థాయిలో కూడా మంచి పేరు తెచ్చుకుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేంరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, రాష్ట్ర రోడ్డు అభివృద్ధి సంస్థ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, సుప్రీంకోర్టు న్యాయమూర్తి చలమేశ్వర్, భగవత్ ఫిల్మ్ ప్రొడక్షన్స్ మోతీసాగర్, అమృత్‌సాగర్ చోప్రా, ఆకాష్‌సాగర్, రామోజా ఫిల్మ్ సిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



అక్షరవిజేత, ఏర్గట్ల :

మండలంలోని బట్టా పూర్ గ్రామానికి చెందిన గోజల సుకన్యకు మంజూరైనా రూ. 19 వేల రూపాయాల విలువ గల ముఖ్య మంత్రి సహాయనిధి చెక్కును కాంగ్రెస్ పార్టీ నాయకుడు షేక్ కరీం స్థానిక పార్టీ నాయకులతో కలిసీ సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా చెక్కు అందకున్న లబ్ది దారురాలు చెక్కు మంజూరుకు కృషి చేసిన కాంగ్రెస్ నియోజకవర్గం ఇంచార్జి సునీల్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు నందు నాయక్, పార్టీ నాయకులు యోగేందర్, చిల్క ప్రసాద్, తదితరులు, పాల్గొన్నారు.

## ప్రతీ నిరుపేద కుటుంబానికి ఇండ్లు ఇవ్వడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం కుమురం భీం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కొక్కిరాల విశ్వప్రసాద్

అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-

రెబ్బెనవంకులం జక్కుల పల్లి ప్రతీ నిరుపేద కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చి ఆదుకుంటుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కొక్కిరాల విశ్వప్రసాద్ ఆర్టీఏ మెంబర్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు లావుడ్య రమేష్ అన్నారు వంకులం జక్కులపల్లి గ్రామాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయి ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేసారు లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ దశల వారీగా అందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామనారు కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుర్గం దేవాజీ మాజీ సర్పంచ్ ప్రేమ్దాస్ జూపాక అనిల్ కోబ్రాగడే మొండయ్య బోర్కుటే నానాజీ కొండగుర్ల చంద్రశేఖర్ విశ్వనాథ్ యువనేత సోనాలే సంతోష్ బాబు చౌదరి మనోహర్ హౌసింగ్ ఎ ఇ పంచాయతీ సెక్రటరీ గ్రామ ప్రజలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

